సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 178
పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | గురువారం 25 జూన్ 2026

Published from Hyderabad, Vijayawada.



## ముంబైలో భారీ వర్షాలు.. సమీక్షకు దిగిన మేయర్

### అప్పుడే మ్యాన్‌హోల్‌లో పడ్డ వ్యక్తి... వెంటనే రక్షించిన సిబ్బంది

ముంబై,జూన్24(సాక్ష్యం): నైరుతి రుతుపవనాలు ముంబై నగరాన్ని చేరుకున్నాయి. దీంతో నగరంలో మంగళవారం నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం మేయర్ రీతూ తావ్డే వర్ష పరిస్థితులను మిగతా 2 లో..



## రాజకీయాల్లో మహిళా వివక్ష

### టీఆర్ఎస్ చీఫ్ కవిత విమర్శలు

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): రాజకీయాల్లో ఏది మాట్లాడినా తన మీద సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేస్తున్నారని టీఆర్ఎస్ చీఫ్ కవిత అన్నారు. ఆడవాళ్లు రాజకీయాల్లోకి వస్తే ఇలానే టార్గెట్ చేస్తారనే భావనతోనే కొందరు కావాలనే ఈ ట్రోలింగ్స్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. ఇప్పటికీ ప్రపంచంలో మిగతా 2 లో..



## నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్24(సాక్ష్యం): నల్లగొండలో సిటీ బస్సు సేవలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను మిగతా 2 లో..



## వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు

### ప్రధాని మోడీని ఆహ్వానించిన ఇరాన్

న్యూఢిల్లీ,జూన్24(సాక్ష్యం): ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ దివంగత ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా మిగతా 2 లో..

# నిర్లక్ష్యం వహించొద్దు

## సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

### నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం
### పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం
### బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం
### సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది
### జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్ ఘాటు హెచ్చరిక

**ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించిన రేవంత్ రెడ్డి, ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. పేదల ఓట్లు జాబితాల నుంచి తొలగిపోతే వారి హక్కులు దెబ్బతింటాయని, అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్ విషయంలో పార్టీ నిర్ణయాలను పట్టించుకోని ఇన్‌ఛార్జ్‌లను తొలగించి కొత్తవారిని నియమిస్తామని హెచ్చరించారు. తీవ్రమైన ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించబోమని, పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తే సహించబోమని కూడా స్పష్టం చేశారు. మరో పది రోజులు వేచి చూస్తామని, అప్పటికీ పనితీరులో మార్పు రానట్లయితే చర్యలకు ఉపక్రమిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. గ్రామాల్లో సర్పంచ్‌ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.**

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సర్ విషయంలో సీరియస్‌గా మిగతా 2 లో..





# జోక్యం చేసుకోండి

### తుంగభద్ర జలాల వినియోగంపై కేంద్రం జోక్యం అవసరం
### తుంగభద్ర జలాల్లో ఐదారు టీఎంసీలకు మించి రావట్లేదు

**తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు**

**సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు**

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు మిగతా 2 లో..

**తుంగభద్ర జలాలకు సంబంధిత అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నేడు జలసౌధలో అధికారులతో ఈ సమావేశం జరిగింది. తుంగభద్ర జలాలు, అంతర్ రాష్ట్ర అంశాలు, ఆర్‌డీఎస్ ఆధునికీకరణ పనుల అంశాలపై ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఇతర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో చర్చించారు.**

## తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

**కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి**

**ఆర్డీఎస్, తుమ్మిళ్ల ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి**

**నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది**

**కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటమే**

**సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**



హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను మిగతా 5 లో..

## రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

### కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
### కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం
### ఖమ్మం జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల పూర్తిగా నిర్లక్ష్యం
### సత్తుపల్లి పర్యటనలో కల్వకుంట్ల తారక రామారావు



ఖమ్మం,జూన్24(సాక్ష్యం): రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో మిగతా 5 లో..



## అన్ని శాఖలు సమన్వయంతో బోనాలను విజయవంతం చేయాలి

### తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ
### గతంలో ఒకే కార్పోరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు
### ఈ యేడు మూడు కార్పోరేషన్ల పరిధిలో నిర్వహణ
### భక్తులకు సౌకర్యాల కల్పనతో పటిష్ట చర్యలు చేపట్టాలి
### ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ
### బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయింపు

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మిగతా 5 లో..



## ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

### బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే
### ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం
### మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల

ఖమ్మం,జూన్24(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ మిగతా 2 లో..

# సంపాదకీయం

## అయోధ్య రామయ్యా..ఏమిటీ అపచారం !

అందరి బంధువయ్యా...అయోధ్య రామయ్యా అంటూ పాడుకునే హిందువులకు అయోధ్య అన్నా, రాముడన్నా విడదీయరాని బంధం ఉంది. ఎవరికి వారు అయోధ్య రాముడు తమవాడని భావిస్తారు. అందుకే అయోధ్య ఆలయ నిర్మాణం కోసం ఏళ్లుగా ఎదురు చూశారు. కోట్ల రూపాయలు ఆలయం కోసం విరాళంగా ఇచ్చారు. ఇంతటి పవిత్ర కార్యక్రమం జరిగి, ఆలయ నిర్మాణం పూర్తయిన తరవాత ఇప్పుడు నిధుల దారిమళ్లింపు గోల అందరినీ కలచి వేస్తోంది. నిజంగానే ఇది ఘోరమైన అపచారంగానే భావించాలి. రాముడిని నమ్మి భక్తులు భక్తితో సమర్పించిన కానుకలను కాజేస్తే ఎలా? రాముడి తిరిగొచ్చాడంటూ.. దేశవ్యాప్తంగా జరిగిన సంబరాలను అప్పుడే మరచిపోలేదు.అయోధ్య రామాలయానికి భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకల నిర్వహణలో భారీ అక్రమాలు జరిగినట్లు వెల్లడయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం విరాళాల సొమ్ము చోరీకి గురైనట్లు బలమైన ఆధారాలను కనుగొంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను త్వరలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సిట్ సమర్పించనుంది. కొన్ని రోజులుగా అయోధ్యలో సిట్ బృందం ముమ్మరంగా విచారణ జరిపింది. ఆలయ హుండీల నుంచి సేకరించిన నగదును లెక్కించే సమయంలో సీసీటీవీ ఫుటేజ్‌పై చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. కొన్ని కీలకమైన సీసీటీవీ దృశ్యాలను కావాలనే డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తులు సమర్పించిన బంగారం, వెండి, వజ్రాభరణాల ను నకిలీ వాటితో మార్చేసారనే ఆరోపణలపై సిట్ లోతుగా విచారించింది. నిర్లక్ష్యంతో పాటు దీని వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే దిశగా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.అయోధ్య రామాలయానికి రోజూ పెరుగు తున్న భక్తుల తాకిడి చూసి.. పులకిస్తున్న మనసులు ఇంకా పూర్తిగా తేరుకోలేదు. ఇంతలోనే మహాపచారం జరిగిపోయిందన్న వార్త కలవరపెడుతోంది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్న విరాళాలు, కానుకలు మాయమయ్యా యన్న ఆరోపణలు అయోధ్యలో కలకలం రేపాయి. మొదట్లో ఇవి ఉట్టి ఆరోపణలే అని భావించిన వారు కూడా..తర్వాత సర్కారు సిట్ దర్యాప్తుకు ఆదేశించడంతో అంతా దిగ్భ్రమకు గురయ్యారు. చివరకు సిట్ ప్రాథమిక విచారణలోఅడుగుడగునా నిర్లక్ష్యం నిజమేనని బయటపడటం.. సీసీ టీవీ ఫుటేజ్‌లో మార్పులు.. అన్నీ కలిసి రామభక్తుల మనోభావాల్ని తీవ్రంగా దెబ్బతీశాయినే చెప్పాలి. ఎంతో భక్తితో, నమ్మకంతో, విశ్వాసంతో రాముడి ఆలయానికి ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఇచ్చిన విరాళాలు కొందరు స్వార్థపరుల చేతిలోకి వెళ్లిపోయాయని, ఆలయ వ్యవహారాలు చూసే ట్రస్టే.. కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తోందని తెలిసి.. భక్తులు నిర్ఘాంతపోతున్నారు. దీనిపై పెద్దగా ప్రచారం రాకుండా చూస్తున్న తీరు ఇంకా కలచివేస్తోంది. ఐదు వందల సంవత్సరాల తర్వాత రామాలయం కొలువుదీరిందని ఓవైపు భక్తులో సంతోషపడుతుంటే.. మరోవైపు ఆలయంలో జరిగిన నిధుల గోల్‌మాల్ వ్యవహారం హిందువుల మనోభావా లను దెబ్బతీసే వ్యవహారంగానే చూడాలి. మొదట్లో నిధులు దారిమళ్లాయనే ఆరోపణలు వచ్చినప్పుడు.. వాటిని రాజకీయ ప్రేరేపితంగా కొట్టిపారేసే ప్రయత్నం జరిగింది. కానీ భక్తుల నుంచి అభ్యంతరాలు రావడంతో.. యూపీ సర్కారు సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ విషయంలో సీరియస్‌గానే ఉన్నట్లుగా కనిపిస్తోంది. సిట్ దర్యాప్తులో అన్నీ తెలుస్తాయని, కొంచెం ఓపిక పట్టాలని ఆయన చేసిన విజ్ఞప్తిని బట్టి తెలుసుకోవచ్చు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే..వచ్చేయేడు యూపి ఎన్నికలకు ముందు జరిగిన ఈ వ్యవహారం యోగా ప్రభుత్వానికి మచ్చలాంటిదే. మరోవైపు రాముడి పేరు చెప్పి.. పెద్ద మొత్తంలో సొమ్ము స్వాహా చేశారని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. వచ్చే ఏడాది యూపీ ఎన్నికల తరుణంలో..రామాలయంలో నిధుల గోల్‌మాల్ వ్యవహారం..సంచలనం సృష్టిస్తోంది. ఈ భారీ అక్రమాలకు సంబంధించి సిట్ ఇప్పటివరకు ట్రస్ట్ అధికారులు, మేనేజ్‌మెంట్ సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగులతో సహా దాదాపు 150 మందిని ప్రశ్నించింది. ట్రస్ట్ కార్యనిర్వాహకుడు అనిల్ మిశ్రా, కన్‌స్ట్రక్షన్ ఎయిడ్ గోపాల్ రావు పాత్రలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా ప్రస్తుతం నిఘా నీడలో ఉన్నారు. లెక్కింపు పక్రియలో పాల్గొన్న ఎస్‌బీఐ, టీసీఎస్‌లకు చెందిన ఆరుగురు ఉద్యోగుల ను కూడా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తిన్ను యాదవ్ అనే వ్యక్తితో పాటు కొందరు బ్యాంక్ సిబ్బందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యే అవకాశం ఉంది. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించే నగదు, బంగారం, వెండి, ఇతర ఖరీదైన విరాళాలు అక్రమార్కుల భోజ్యం అయినట్టు దర్యాప్తు సంస్థ గుర్తించింది. ముఖ్యంగా ఇంత ప్రతిష్టాత్మకమైన పెద్ద ఆలయ నిర్వహణలో ముఖ్య విభాగాలు నిర్వహించే అధికారులు, ఉద్యోగులకు జవాబుదారీతనం లేకపోవడం, వారిపై పర్యవేక్షణ, నిఘా లోపించడం, సీసీటీవీ ఫుటేజీలు అదృశ్యం కావడం దర్యాప్తు సంస్థను ఆశ్చర్యపరిచింది.ట్రస్ట్‌కు చెందిన కీలక అధికారులు దర్యాప్తు పూర్తయ్యే వరకు అయోధ్య విడిచి వెళ్లకూడదని సిట్ ఆదేశించింది. ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం కాశీ విశ్వనాథ్ ఆలయం తరహాలోనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణను పెంచాలని సిట్ సూచించనుంది. అలాగే విరాళాల లెక్కింపునకు బ్యాంకులు కేవలం రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే నియమించాలని, క్రమం తప్పకుండా ఆడిటింగ్ నిర్వహించాలని నివేదికలో సిఫార్సు చేయనున్నట్లు చెబుతున్నారు. అయోధ్య విరాళాలపై ఏర్పడిన వివాదంపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ స్పందించారు. ప్రజలు 15 రోజులు ఆగాలని కోరారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులు ఎవరైనా, ఎంతటివారైనా వదిలిపెట్టబోమంటూ హామినిచ్చారు. మొత్తంగా రాముడి పేరు చెప్పి నిర్వాహకులే టోపీ పెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చగా మారింది.

# నిర్లక్ష్యం వహించొద్దు

మొదటిపేజీ తరువాయి..

లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయకపోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. సర్ పక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకికవాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువనగిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.



# జోక్యం చేసుకోండి

మొదటిపేజీ తరువాయి..

ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది.

ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది. అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.

# ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

మొదటిపేజీ తరువాయి..

చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు



నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# ముంబైలో భారీ వర్షాలు.. సమీక్షకు దిగిన మేయర్

మొదటిపేజీ తరువాయి..

సమీక్షించటం కోసం బయటకు వచ్చారు. దాదార్, హింద్‌మాతా, గాంధీ మార్కెట్ ఏరియాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలోనే ఊహించని



సంఘటన చోటుచేసుకుంది. రీతూ తావ్డే ఫుట్‌పాత్‌పై ఉండి అధికారులతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి అటు వైపు నడుచుకుంటూ వచ్చాడు. రీతూ తావ్డే కళ్ల ముందే తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడిపోయాడు. డ్రైనేజీ నీటితో పూర్తిగా కప్పబడిపోయిన మ్యాన్‌హోల్‌ను అతడు గుర్తించలేకపోయాడు. అటువైపు నడుచుకుంటూ వచ్చి అందులో పడిపోయాడు. మేయర్ వెంట ఉన్న సిబ్బంది వెంటనే స్పందించారు. అతడిని బయటకు తీసుకువచ్చారు. మ్యాన్‌హోల్‌లో పడిపోయిన ఆ వ్యక్తిని బీఎంసీలో పని చేసే పారిశుద్ధ్య కార్మికుడిగా గుర్తించారు. ఈ ఘటన నేపథ్యంలో మేయర్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాన్‌హోల్స్ తెరిచి ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రీతూ తావ్డే మీడియాతో మాట్లాడుతూ.. 'మ్యాన్‌హోల్ శుభ్రం చేయటం కోసం దాని మూతను తెరిచి ఉంచారు. దాని చుట్టూ హెచ్చరిక బోర్డులను కూడా ఉంచారు. రోడ్డుపై అలాంటి హెచ్చరిక బోర్డులు ఉన్నపుడు జనం జాగ్రత్తగా ఉండాలి. బీఎంసీ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను, గోడలపై అతికించిన పోస్టర్లను ప్రజలు ఒకటికి రెండు సార్లు చదవాలని కోరుతున్నాను' అని అన్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## హాస్టల్ వాష్‌రూమ్‌లో యువతి ప్రసవం

### కిటికీ నుంచి శిశువు బయటరకు విసిరివేత
### యువతని నీలోఫర్‌కు తరలించిన సిబ్బంది

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): గోల్కొండ ప్రాంతంలో ఉన్న ఓ విద్యార్థినుల హాస్టల్‌లో ఓ విద్యార్థిని ప్రసవం తీవ్ర కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి బాత్‌రూంలో ప్రసవించగా, అనంతరం నవజాత శిశువు మృతి చెందడం ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, హాస్టల్‌లో నివసిస్తున్న యువతి అకస్మాత్తుగా బాత్‌రూంలో ప్రసవించింది. అనంతరం శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. శిశువు వెంటిలేటర్ ప్రాంతం నుంచి కింద పడేయడంతో మరణించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే శిశువు మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఘటనలో మరో ముఖ్యమైన అంశం యువతి గర్భవతి అనే విషయం హాస్టల్ సిబ్బందికి తెలియకపోవడం. హాస్టల్‌లోనే ఉంటున్న విద్యార్థిని గర్భవతి అయినప్పటికీ ఎవరూ గుర్తించలేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. దీనిపై కూడా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. యువతిని చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. మరోవైపు, శిశువు మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించే ఏర్పాట్లు చేశారు. ఘటనతో హాస్టల్‌లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. యువతి గర్భానికి, శిశువు మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా యువతి బావ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు

మొదటిపేజీ తరువాయి..

జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు. జులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది. కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరపున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

## నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. బుధవారం కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తొలుత 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు-ఎస్ఎల్‌బీసీ మార్గంతో పాటు ధర్వేశిపురం నుండి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నల్లగొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీ వద్ద



పెట్రోల్ పంపు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త కౌంటర్లు, వెయిటింగ్ గా÷-డ్గ÷న్, బాత్రూంలు, టాయిలెట్లు, ఆధునిక ఎ÷-లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి రూ.83 కోట్ల రూపాయలతో తాగునీటి శుద్ధి (వాటర్ ఫిల్టర్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మోడల్ సిటీగా రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్ కవిత, రమేశ్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## రాజకీయాల్లో మహిళా వివక్ష

మొదటిపేజీ తరువాయి..

లింగ వివక్ష కొనసాగుతోంది. అనేక రంగాల్లో మగవారికే ప్రాధాన్యత లభిస్తోంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో కులాల కంటే.. మగవారి కులం, ఆడవారి కులం అనే రెండు మాత్రమే ఉన్నాయనిపిస్తోందని కవిత వ్యాఖ్యానించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన వేట విమెన్ ఎంపవర్‌మెంట్ సమ్మిట్‌లో మాట్లాడిన కవిత.. సమాజంలో, రాజకీయాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై ఆమె ఎమోషనల్ అయ్యారు. తెలంగాణ వచ్చాక పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తెచ్చుకున్నా.. ఇప్పటికీ అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. జీన్-జెడ్ జనరేషన్‌లోనూ అమ్మాయిలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, మహిళలు ఎదగాలని చూస్తే వెంటనే తొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఐటీ, బ్యాంకింగ్, మీడియా రంగాల్లో ఎంత సత్తా చాటుతున్నా.. పెళ్లి, కుటుంబ బాధ్యతల వల్ల మళ్లీ కెరీర్‌ను మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తోందని, అందుకే మహిళలకు ప్రభుత్వాలు, కుటుంబం, సమాజం సపోర్ట్ ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలపై కవిత షాకింగ్ గణాంకాలను బయటపెట్టారు. 2026 లో కూడా తెలంగాణ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని.. పె÷-లళైన 15-19 ఏళ్ల మధ్యలోనే అమ్మలవుతున్న టీనేజర్ మదర్స్ గ్రామీణ ప్రాంతాల్లో 7.2 శాతం ఉంటే, హైదరాబాద్ లాంటి మహానగరంలోనే 2.7 శాతం మంది ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థినులకు పిలుపునిస్తూ.. సోషల్ మీడియాలో లైకులు, ఫాలోవర్స్ రాలేదని నిరుత్సాహపడొద్దని, మహిళలంతా ఒక మంచి టా÷-గ్గ÷ట్ పెట్టుకొని, దాన్ని సాధించే దిశగా బలమైన గొంతుకతో ముందుకు సాగాలని కవిత పిలుపునిచ్చారు.



# బాల్క సుమన్‌కు హైకోర్టులో ఊరట

## షరతులతో కూడా బెయిల్ మంజూరు

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): సింగరేణి సంస్థ మరియు దాని యాజమాన్యంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీయడంతో సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమన్‌పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం బాల్క సుమన్‌కు రూ. 25 వేల వ్యక్తిగత బాండ్‌తో పాటు, ఇద్దరి పూచీకత్తు సమర్పించాలనే నిబంధనపై బెయిల్ లభించింది. వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్ట్ భయం లేకుండా ఈ బెయిల్ నిర్ణయం ఆయనకు పెద్ద ఉపశమనాన్ని కలిగించింది. కోర్టు విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని, దర్యాప్తునకు సహకరించాలని ఈ సందర్భంగా స్పష్టం చేయడం జరిగింది.

# సాయికృష్ణది కస్టోడియల్ డెత్

## డెడ్‌బాడీని మాయం చేసేశారు

## వారెంట్ ఉన్నా కోర్టులో హాజరు పర్చలేదు

## సస్పెండయిన సిఐ నాగరాజ్ కనుసన్నల్లోనే హత్య

## సాయికృష్ణ కేసులో కోర్టుకు సిట్ రిమాండ్ రిపోర్ట్

విజయవాడ,జూన్24( :
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసు మిస్టరీకి అధికారికంగా తెరపడింది. ఈ కేసులో అరెస్టయిన సీఐ నాగరాజును రిమాండ్ రిపోర్ట్‌తో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సాయికృష్ణది సాధారణ మిస్సింగ్ కేసు కాదని, అది కస్టడీయల్ డెత్ కేసుగా పేర్కొంటూ




దర్యాప్తు బృందం కోర్టుకు నివేదిక సమర్పించింది. బుధవారం విజయవాడ 2వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు నిందితుడు సీఐ నాగరాజును హాజరుపరిచిన సిట్ అధికారులు.. దర్యాప్తులో వెలుగుచూసిన పలు కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాయికృష్ణది కస్టోడియల్ డెత్ అని, అతడి డెడ్‌బాడీని మాయం చేశారని సిట్ తన రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక విషయాలను వెల్లడించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా కోర్టులో హాజరుపర్చలేదని సిట్ వెల్లడించింది. గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వాస్పత్రిలో సీఐ నాగరాజుకు వైద్య పరీక్షలు పూర్తికావడంతో 2వ ఏజేఎస్ కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్.. రిమాండ్ రిపోర్టును సమర్పించింది. సాయికృష్ణను నాన్ బెయిలబుల్ వారెంట్‌లో తీసుకువచ్చి మాయం చేశారు. మే 5 నుంచి జూన్ 19 మధ్య కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. 17 మంది సాక్షులను విచారణ చేశాం. ఫోరెన్సిక్ బృందం సాయంతో సీసీ కెమెరా ఫీడు స్వాధీనం చేసుకున్నాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో హిమజ అనే స్టేషన్ సిబ్బందిని విచారించాం. కృష్ణలంక పోలీస్టేషన్‌లో సీసీఫుటేజీ డేటా సిస్టమ్‌లో లేదు. సాయికృష్ణ మృతదేహాన్ని పోలీస్ స్టేషన్‌లోనే చూసినట్లు ఎస్ఐ వాంగ్మూలం ఇచ్చారు. మే5 నుంచి మే8 మధ్య సాయికృష్ణని కృష్ణలంక పీఎస్‌లో చూసినట్టు ఎస్ఐ వాగ్మూలం ఇచ్చారు' అని రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. సాక్షాలను నాశనం చేయడానికి , పోలీసు కస్టడీలో లేకుండా పోవడానికి సీఐ నాగరాజే కారణం. సీసీఫుటేజ్ డేటా 1-5-26 నుంచి 1-6-26 వరకు డీవీఆర్‌లో లేకుండా చేశారు. ఫోరెన్సిక్ బృందానికి పరీక్ష కోసం డీవీఆర్‌లను పంపించాం. సాయికృష్ణ మరణించాడని తెలిసినా కూడా కృష్ణలంక పోలీస్ సిబ్బంది ఆ సమాచారం మెజిస్ట్రేట్‌కు చేరవేయలేదు. సాయికృష్ణ మరణించాడని అతని తల్లి స్టేషన్‌కు వెళితే సీఐ నాగరాజు దూషించాడు. హైకోర్టులో సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ వేసినా కోర్ట్ ముందు వాస్తవాలను వెల్లడించలేదు. హైకోర్ట్ ముందు నిజాలు దాచారు , కోర్ట్‌ను తప్పుదోవ పట్టించారు. ఈ పరిణామాలన్నీ గమనించాక సైంటిఫిక్ ఎవిడెన్స్ చెరిపివేయడం ద్వారా సాయికృష్ణను హత్య చేశాడని గుర్తించాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో ఆధారాలు పూర్తిగా ధ్వంసం చేశారు. అన్ని అంశాలు తెలుసుకోవాలంటే నిందుతుడైన నాగరాజును విచారించాల్సి ఉంది. జూన్ 2 కంటే ముందే సాయికృష్ణ మరణించాడని మేము విశ్వసిస్తున్నాం. కస్టడీలో ఉండగా గాయాలపాలై మరణించాడని అన్ని ఆధారాలు స్పష్టంగా చెబుతున్నాయి' అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ వెల్లడించింది. చివరకు సాయికృష్ణను కస్టోడియల్ డెత్ చేశారని సిట్ నిర్ధారించింది. సిట్ తరఫున వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది ప్రకారం.. గత నెల 8న మార్కాపురంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాదె సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ ఉన్నప్పటికీ, చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరచలేదని తెలిపారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని పేర్కొన్నారు. దర్యాప్తులో సాయికృష్ణ పోలీసుల అదుపులో ఉండగానే మృతి చెందినట్లు ఆధారాలు లభించాయని సిట్ కోర్టుకు వెల్లడించినట్లు తెలుస్తోంది. అంతేకాక, మరణం అనంతరం అతడి మృతదేహాన్ని కూడా మాయం చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేసు తీవ్రత మరింత పెరిగింది. అయితే సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేశారన్న ఆరోపణలకు ఆధారాలేమిటని న్యాయమూర్తి ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి స్పందించిన దర్యాప్తు వర్గాలు.. కేసుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, తన కుమారుడు కనిపించడం లేదంటూ సాయికృష్ణ తల్లి ఇప్పటికే హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ విచారణ, సిట్ దర్యాప్తు, తాజాగా కోర్టులో వెల్లడైన అంశాలు కేసును మరింత కీలక దశకు తీసుకెళ్లాయి. నాగరాజు రిమాండ్ రిపోర్టులో నమోదైన అంశాలు, సిట్ కోర్టుకు సమర్పించిన వివరాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# ఆడుదాం ఆంధ్రాలో వందకోట్ల దుర్వినియోగం

అమరావతి,జూన్ 24: ఆడుదాం ఆంధ్రా' అక్రమాలపై విజిలెన్స్ నివేదిక త్వరలోనే బయటకు వస్తుందని క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రూ.100 కోట్లకుపైగా ఇందులో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్నారు ఆయన.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరన్నారు. డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ అమల్లో సూక్ష్మ లోపాలు కూడా లేవని తేల్చి చెప్పారు. క్రీడల కోటాలో 3శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల .. గత రెండేళ్లలో 800 మందికి పైగా ఉద్యోగాలు సాధించారన్నారు. ఖేలో ఇండియా పథకం నిధులు రూ.75 కోట్లతో రాష్ట్రంలో మైదానాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెండేళ్లలో క్రీడలు, యువజన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలకు ప్రోత్సాహం అందించాం. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువత, క్రీడాకారుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడిందని అన్నారు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో క్రీడలు యువజన సేవల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత నిస్తూ అనేక కీలక కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి సచివాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించి, మౌలిక వసతుల కల్పన, క్రీడాకారుల ప్రోత్సాహం, యువత సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. విజయనగరం విజ్జీ స్టేడియం, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్సులను పూర్తిచేసి ప్రారంభించామని తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.75 కోట్లతో విజయవాడ, కుప్పం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, గుంటూరులో ఆధునిక క్రీడా మౌలిక వసతుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ.5.60 కోట్ల నగదు ప్రోత్సాహకాలు అందించాం, వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 429 మంది క్రీడాకారులకు రూ.19 కోట్ల ప్రోత్సాహకాలు అందించినట్లు చెప్పారు. క్రీడాకారుల ఉద్యోగ రిజర్వేషన్లను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడంతో రెండు సంవత్సరాల్లో 819 మంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం చేపట్టామని, ఇప్పటివరకు 46 కేంద్రాలు పూర్తయ్యాయని, మరో 91 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లు, పారా బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి పలు జాతీయ స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 31 క్రీడా విభాగాల్లో లీగ్ పోటీలను నిర్వహిస్తున్నామని, విశాఖపట్నం,కాకినాడ, తిరుపతిలో మూతపడిన క్రీడా అకాడమీలను తిరిగి ప్రారంభించి 13 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు.యువజన సేవల విభాగం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉత్సవాలు, వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్, వృత్తిపై వికాసం కెరీర్ కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించి లక్షలాది మంది యువతకు ప్రయోజనం చేకూర్చినట్లు మంత్రి వివరించారు. ఆంధ్ర యువ సంకల్ప్ 2025 కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించే వినూత్న ప్రయత్నం చేపట్టామని చెప్పారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా 593 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 2,820 యువజన క్లబ్‌లను ఏర్పాటు చేసి యువతలో నాయకత్వ లక్షణాలు, స్వచ్ఛంద సేవా భావాన్ని పెంపొందించామని వివరించారు. రక్తదాన శిబిరాలు, ఆరోగ్య పరీక్షలు, జాతీయ యువజన దినోత్సవం, యువజన ఉత్సవాల ద్వారా యువతను సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేశామని తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

కొమరం భీమ్ ఆసిఫాబాద్,జూన్24(సాక్ష్యం): జైనూర్ మండల కేంద్రంలో రూ.1.25 కోట్ల తో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, 12 సముదాయ భవనాలను జిల్లా కలెక్టర్ కె. హరిత, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. అనంతరం ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయంతో పాటు 12 సముదాయ గదుల నిర్మాణం ద్వారా కమిటీకి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ సాగులో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా అసలు రసీదులు తీసుకొని పంట కాలం ముగిసే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొమెడ అనిల్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ ఆడ బిర్సవ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.


ONLINE AUCTION NOTICE

Salvage Onlinebid Private Limited, HO – Mumbai, Maharashtra requires buyers to participate in online bidding for the below mentioned material.
Transit Damaged - 428 units of PV Solar Modules ( SPV module-610WP SPV Module 24V, MI,YPS,TGG_G12R,610_100), belonging to Premier Energies Global Environment Pvt Ltd., at Srinagar Village, Raviryal Industrial Area, Rangareddy, Telangana-501 359.
Auction Date - 1-July-2026 between 3 pm and 4 pm on www.salvageonlinebid.com
For details - Contact - Kapil Rege - 9987262833



ON LINE AUCTION
Shankar Ramchandra
AUCTIONEERS (GOVERNMENT AUCTIONERS)
128, M.G. Road, Camp, Pune-1. PH.: 26340418

PUNE MAHANAGAR PARIVAHAN MAHAMANDAL LTD , PUNE

On Date 30/06/2026 from 11:00 AM onwards on our website **www.srauctioneers.co.in** The following Scrap Buses will be sold.Tata Make– 61 Nos. Inspection @ 1] Balewadi / Shewalewadi / Hadapsar / Kothrud / Upper Depot. From 23/06/2026 To 29/06/2026 From 10 Am To 4 Pm. 2] On the day of E-auction computers are made available to parties who face any problem during bidding for the same please contact Mr. Avdhut Shirole – 9890380477


# చంద్రబాబు జేబు సంస్థగా పోలీస్ వ్యవస్థ

**సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు**

**పోలీసుల తీరుకు నిరసనగా వచ్చేనెల 29న పాదయాత్ర**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**

గుంటూరు,జూన్24: ఏపీలో పోలీసు వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన ఆరోపణలు చేశారు. సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు. ఏ తప్పు చేయకపోయినా తనను అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. 18 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉంచారు. వచ్చే నెల 29న వినతి పాదయాత్ర చేస్తా అని అంబటి ప్రకటించారు. అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ..'కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒత్తిడితోనే నాపై కేసులు నమోదు చేశారు. నా ఇంటిపై దాడి చేయడమే కాకుండా నాపై అక్రమంగా రెండు కేసులు పెట్టారు. నన్ను జైలులో ఉంచారు. రెండు కేసుల్లో ఏడేళ్ళ లోపు శిక్ష పడే సెక్షన్లే పెట్టారు. ఈ కేసులో ఇద్దరు సీఐలు, ఒక ఎస్ఐకి హైకోర్టు.. కోర్టు ధిక్కరణ కింద నోటీసులు ఇచ్చింది. వంశీధర్ అనే సీఐ, మధు అనే ఎస్ఐ ఇల్లీగల్‌గా నన్ను లోపలేశారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకి హైకోర్టు నోటీస్ ఇచ్చింది. ఈ ముగ్గురు పోలీసులను కేంద్ర మంత్రి పెమ్మసాని పురిగొల్పి నన్ను అరెస్ట్ చేయించారు. డీజీపీ, ఐజీ, ఎస్పీ, డిఎస్పీలకు చెబుతున్నాను. నా ఇంటిపై దాడి చేసిన వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అందుకే వచ్చే నెల 29వ తేదీన వినతి పాదయాత్ర చేస్తున్నాను. పోలీస్ వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా కొనసాగుతుంది. సాయికృష్ణ అంశంపై మేము పోరాడటానికి కారణం వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయనే. కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఏడాది సీసీటీవీ ఫుటేజ్ మాయం చేశారు. ఏడాది నుండి పీఎస్‌లో నేరాలు జరుగుతున్నాయి. ఐజీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలోనే సాక్ష్యాధారాలు మాయం చేశారు. సీఐ నాగరాజుతో బేరసారలాడారు. ఏ పోలీస్ పేరు చెప్పవద్దని సీఐ నాగరాజును బతిమలాడారు. ఏ తప్పు చేయకపోయినా నన్ను అరెస్టు చేసి జైలులో వేశారు. కానీ, సీఐ నాగరాజును లాకప్‌లో ఎందుకు వేయలేదు?. పోలీసులు ప్రజలను కాపాడలేరు. సీఎం, హోంమంత్రి విఫలమయ్యారు. పవన్ కల్యాణ్.. నాగరాజును జిందాబాద్ అంటారేంటి ఆయనకు సిగ్గు అనిపించడం లేదా?. పవన్ కల్యాణ్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.


Protium

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**

(గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లి.)

రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: 7వ అంతస్తు, బ్లాక్ B2, ఫేజ్ - I నిర్లాన్ నాలెడ్జ్ పార్క్, పహాడి విలేజ్, ఆఫ్. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్ (E), ముంబై- 400063, మహారాష్ట్ర.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడిన కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.
ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తనఖాదారు (లు) కు నోటీసు ఇవ్వబడుతున్నది ఏమిటంటే, సెక్యూర్డ్ క్రెడిటర్ కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులు, వాటి స్వాధీనాన్ని **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తీసుకోవడం జరిగింది. సెక్యూర్డ్ ఆస్తులను ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే ", "ఉన్నది ఉన్నట్లుగా " మరియు "ఏదైతే ఉందో అది"** ఆధారంగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయించబడతాయి.
మేము **http://bankauctions.in/** వెబ్‌సైట్ ద్వారా పబ్లిక్ ఈ-వేలం నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

| క్ర. సం. | 1. అకౌంట్ నంబర్ 2. రుణగ్రహీత పేరు, సహ రుణగ్రహీత/ తనఖాదారులు | 3. డిమాండ్ నోటీసు తేదీ 4. డిమాండ్ నోటీసు U/s 13(2) ప్రకారం మొత్తం 5. సింబాలిక్ స్వాధీనం తేదీ 6. ఈ తేదీ నాటికి అమౌంట్ | 7. స్థిరాస్తి /ఆస్తులు యొక్క వివరణలు | 8.రిజర్వ్ ధర 9. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ 10. బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం (రూ.లలో) | 11. ఇ-వేలం తేదీ మరియు సమయం, 12. EMD సమర్పణ చివరి తేదీ, 13. తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | 1. లోన్ అకౌంట్ GS018EEL2471310 2. రుణగ్రహీత: కత్రావత్ వల్యా, సహ రుణగ్రహీత: 1. కత్రావత్ వల్యా అలియాస్ కె శంకర్ తండ్రి కె దొడ్యా కె శంకర్ అలియాస్ కె వల్యా తండ్రి కె దొడ్యా 2. వసంత కత్రావత్ భర్త కత్రావత్ వల్యా అందరి చిరునామా - ఇం.నం. 1-60/2/3/A అంజయ్య నగర్, యమహా షో రూమ్ దగ్గర, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, తెలంగాణ 500032. | 3. 17 సెప్టెంబర్ 2025 4. రూ. 22,04,079.55/- (ఇరవై రెండు లక్షల నాలుగు వేల డెబ్బై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఐదు పైసలు మాత్రమే) 17 సెప్టెంబర్ 2025 నాటికి 5. 2 ఏప్రిల్ 2026 (భౌతిక రూపంలో) 6. రూ. 23,16,388.20/- (రూపాయలు ఇరవై మూడు లక్షల పదహారు వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, GHMC, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి, అంజయ్య నగర్, గచ్చిబౌలి గ్రామం వద్ద ఇంటి నంబర్ 1-60/2/3/A (PTIN నం. 1119991584) ఉన్న భవనంలోని 'A-బ్లాక్'లో 50% భాగం ( గ్రౌండ్ ఫ్లోర్‌లోని గదులు G1, G2, G3, మొదటి అంతస్తులోని 101, 102, 103; మరియు రెండవ అంతస్తులోని 201, 202, 203 గదులు). దీని నిర్మిత వైశాల్యం 1980 చదరపు అడుగులు. దీనితో పాటు, మొత్తం 110.0 చదరపు గజాల స్థలంలో 55.0 చదరపు గజాల అవిభాజ్య భూమి వాటా కూడా. దీని నరిహద్దులు: ఉత్తరాన - ఇరుగుపొరుగు వారి ఆస్తి; దక్షిణాన - 12 అడుగుల వెడల్పు గల రోడ్డు; తూర్పున - ఇరుగుపొరుగు | 8. రూ.69,21,100/- (అరవై తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల వంద రూపాయలు మాత్రమే) 9. రూ. 6,92,110/- (ఆరు లక్షల తొంభై రెండు వేల నూట పది రూపాయలు మాత్రమే) 10. రూ. 500 | 11. 14 జూలై 2026 ఉ. 11:00 నుండి మ.2:00 వరకు (ప్రతిసారీ 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపు సౌకర్యంతో) 12. 13 జూలై 2026 సా. 5:00 గం. 13. 06 జూలై 2026 ఉ. 11:00 నుండి సా. 5:00 గంటల మధ్య |
| 2. | 1. లోన్ అకౌంట్ GS035EEL2470173 2. రుణగ్రహీత: భవాని టెంట్ హౌస్ అండ్ డిజె సౌండ్స్, సహ రుణగ్రహీత: 1. భవానీ టెంట్ హౌస్ అండ్ డిజె దాని యజమాని ద్వారా యాత కవిత భర్త యాత సాంబరాజు 2. యాత సాంబరాజు తండ్రి యాత గట్టయ్య 3. యాత కవిత భర్త యాత సాంబరాజు అందరి చిరునామా ఇంటి నంబర్ 13 89/3, పెద్దపెండ్యాల, ధర్మసాగర్, హన్మకొండ వరంగల్, తెలంగాణ 506151 | 3. 2 జనవరి 2026 4. రూ. 21,20,412.71/- (ఇరవై ఒక లక్షల ఇరవై వేల నాలుగు వందల పన్నెండు రూపాయలు మరియు డెబ్బై ఒక పైసలు మాత్రమే) 2 జనవరి 2026 నాటికి 5. 10 మార్చి 2026 (సూచనాత్మకం) 6. రూ. 21,15,449.84/- (ఇరవై ఒక లక్షల పదిహేను వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు ఎనభై నాలుగు పైసలు మాత్రమే) | హన్మకొండ జిల్లా, వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు భీమదేవరపల్లి జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ధర్మసాగర్ మండలం, పెద్దపెండ్యాల గ్రామం మరియు గ్రామ పంచాయతీలో గల గ్రామ పంచాయతీ హౌస్ నెంబర్ 13-89/3 కలిగిన నివాస గృహం మరియు ఖాళీ స్థలం మొత్తం 140.00 చదరపు గజాల 117.00 చదరపు మీటర్లకు సమానం స్థలం, దానిలో ఉన్న 417.00 చదరపు అడుగుల ఆర్.సి.సి ప్లింత్ ఏరియా భవనం, మరియు 252.00 చదరపు అడుగుల రేకుల షెడ్డు ప్లింత్ ఏరియాతో కూడిన పూర్తి ఆస్తి. సరిహద్దులు: తూర్పు : జి.పి. సి.సి. రోడ్డు, పడమర : యాత నాగరాజు గారి ఇల్లు, ఉత్తరం : తోట నాగరాజు గారి ఇల్లు, దక్షిణం : జి.పి. ప్రధాన రహదారి | 8. రూ. 24,67,500/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల ఐదు వందలు మాత్రమే) 9. రూ. 2,46,750/- (రూపాయలు రెండు లక్షల నలభై ఆరు వేల ఏడు వందల యాభై మాత్రమే) 10. రూ. 5000 | 11. 14 జూలై 2026 ఉ. 11:00 నుండి మ.2:00 వరకు (ప్రతిసారీ 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపు సౌకర్యంతో) 12. 13 జూలై 2026 సా. 5:00 గం. 13. 06 జూలై 2026 ఉ. 11:00 నుండి సా. 5:00 గంటల మధ్య |

1. ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ **https://bankauctions-.in & https://protium.co.in/** వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు **శ్రీ నితేష్ డి పవార్‌ను సంప్రదింపు నంబర్: 8142000725/ 8142000066. ఇమెయిల్ ఐడి: nitesh@bankauctions.in / info@bankauctions.in**
2 నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఇ-వేలంలో పాల్గొనడానికి **https://bankauctions.in & https://protium.co.in/** ని సందర్శించండి.
3. ముఖ్యమైన సమాచారం: ఈ వేలం **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనం ఆధారంగా ప్రచురించబడింది. **SARFAESI** చట్టం కింద నిర్దేశించిన ప్రక్రియ ప్రకారం మరియు భౌతిక స్వాధీనం ఎప్పుడు తీసుకుంటారో సెక్షన్ 14 ఆర్డర్‌లను స్వీకరించిన తర్వాత భౌతిక స్వాధీనం అందించబడుతుంది. వేలం ప్రక్రియల్లో పాల్గొనే ముందు బిడ్డర్ పత్రాలు మరియు చట్టబద్ధతకు సంబంధించి అవసరమైన శ్రద్ధ వహించాలి.

**ఇది 'సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002'లోని రూల్ 8(6) / రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడిన చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు.**

తేదీ: 25.06.2026,
స్థలం: ప్రదేశం: తెలంగాణ

సం/-
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కోసం అధీకృత అధికారి


# రైతుబంధు విషయంలో మరోసారి దగా

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం):
రైతుబంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.
కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న పాలనపై, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలపై ఆయన పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను పక్కనబెట్టేసిందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో స్కామ్‌లు తప్ప స్కీమ్‌లు లేవని విమర్శిస్తూ.. ముఖ్యంగా 'కుసుమ్' పథకంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో కొందరు పెద్దల పేర్లు వినపడుతున్నాయని, దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తక్షణమే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై స్పందిస్తూ.. పీసీసీ చీఫ్ పదవికి ఎసరు పెడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. మెట్రో ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనంటూ చేస్తున్న ప్రచారాన్ని జగదీష్ రెడ్డి తిప్పికొట్టారు. నిజానికి మెట్రో విషయంలో బీజేపీ , 'హైబ్రిడ్ కాంగ్రెస్' ఒక్కటయ్యాయనే విషయం స్పష్టంగా తేలిపోయిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీతో జట్టు కట్టారని విమర్శించారు. చంద్రబాబు, మోదీ ఆలోచనల నుండి పుట్టిన ఒక క్రాస్ బ్రీడ్, హైబ్రిడ్ సీఎం ప్రస్తుతం రాష్ట్ర పాలన సాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ, జాతీయ బ్యాంకులను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేయబట్టే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఇతర కేంద్ర మంత్రులతో రేవంత్‌కు సమావేశాలు ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి పీఏ లాగా పని చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలకు ప్రభుత్వం ఎందుకు అంతలా భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడంపై జగదీష్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడైనా తమ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఇందులో కొత్తగా ఆఫీస్ పెట్టడం ఏముందని, ఆయన ఎప్పటి నుంచో ఇక్కడే ఉన్నారు కదా అని గుర్తుచేశారు. గతంలో తెలంగాణ వచ్చినందుకు నిరసనగా 11 రోజులు అన్నం తినకుండా పవన్ కళ్యాణ్ చేసిన దీక్ష కూడా తెలంగాణలోనే జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడి తిండితోనే వాళ్ల శరీరం నిర్మాణం అయిందని వ్యాఖ్యానించారు. చివరగా.. పవన్ కళ్యాణ్, మోదీ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. వీరందరూ ఒకే కూటమిగా, ఒక్కటిగానే పనిచేస్తున్నారని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.


Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

బ్రాంచ్ ఆఫీస్: 12-13-416/1, మూడవ అంతస్తు, మణి మాన్షన్, వీధి నెం. 1, తార్నాక, హైదరాబాద్-
ఫోన్ నెం. 040-27005553, 7625079156. ఇమెయిల్: taranaka@canfinhomes.com
CIN:L85110KA1987PLC008699

**అనుబంధము-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధలను చూడుము) స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) సదుపాయముల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకంపు ప్రకటన.**
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తార్నాక బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని సంబంధిత రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి రావలసిన దిగువ తెలియజేయబడిన బకాయి మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **తేది: 15-07-2026**న (అమ్మకం తేది తెలుపబడమైనది) **ఇ-వేలం ద్వారా** విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | రుణము | రిజర్వు ధర | బయానా | స్వాధీనతా రకం | ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ కత్రావత్ చందు తండ్రి కె చిన్యా నాయక్ (దరఖాస్తుదారు) మరియు శ్రీమతి కత్రావత్ సోన భర్త కత్రావత్ చందు (సహ-దరఖాస్తుదారు) | రూ. 35,40,705/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల నలభై వేల ఏడు వందల ఐదు మాత్రమే) | రూ. 41,00,000/- (రూపాయలు నలభై ఒక్క లక్షలు మాత్రమే) | రూ. 4,10,000/- (రూపాయలు నాలుగు లక్షల పది వేలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ, ఊటపల్లి గ్రా॥, (జన సువిధ బ్లాక్) "సదరన్ మెగా టౌన్‌షిప్" వద్ద ఉన్న సర్వే నెంలు. 46 & 47 లలో 130 చ॥గ॥లు లేదా 108.78 చ॥మీ॥ల (320 చ॥గ॥ల విస్తీర్ణములోనిది) విస్తీర్ణము కలిగిన నివాస ప్లాట్ నెం. 280/పడమటి భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 279, దక్షిణం: 30-0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 280/తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం. 281. **తాకట్టు రుణభారములు లేవు** |
| 2 | శ్రీ పాపకంటి వేణుగోపాల్ రాజు తండ్రి పాపకంటి రాఘవేంద్ర రాజు (దరఖాస్తుదారు) మరియు శ్రీమతి పాపకంటి యమున భర్త పాపకంటి వేణుగోపాల్ రాజు (సహ-దరఖాస్తుదారు) | రూ. 39,10,070/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల పది వేల డెబ్బై మాత్రమే) | రూ. 40,00,000/- (రూపాయలు నలభై లక్షలు మాత్రమే) | రూ. 4,00,000/- (రూపాయలు నాలుగు లక్షలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి క్రింద, ఉప్పల్ రెవెన్యూ మం॥, బండ్లగూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 42లో 10.68 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 8.92 చ॥మీ॥ల (1153.44 చ॥గ॥లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 798 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగిన "సహభావన టౌన్‌షిప్"గా పిలువబడుతూ టవర్ నెం. సి02లోని (8వ అంతస్తు) 2 బిహెచ్‌కె మున్సిపల్ డోర్ నెం. 12-1-500/ఆర్ఎస్/సి02/811 (పిటిఐఎన్ నెం. 1035503104) గల నివాస ఫ్లాట్ నెం. 811 యావదాస్తి. ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: లిఫ్ట్, పడమర: ఫ్లాట్ నెం. 812. **తాకట్టు రుణభారములు లేవు** |
| 3 | శ్రీ చాపల భాస్కర్ తండ్రి చాపల నర్సయ్య (దరఖాస్తుదారు), శ్రీమతి చాపల స్వప్న భర్త చాపల భాస్కర్ (సహ-దరఖాస్తుదారు) మరియు శ్రీ గట్టు చెన్నా రావు తండ్రి లేట్ గట్టు నాగయ్య (హామీదారు). | రూ. 47,05,206/- (రూపాయలు నలభై ఏడు లక్షల ఐదు వేల రెండు వందల ఆరు మాత్రమే) | రూ. 40,00,000/- (రూపాయలు నలభై లక్షలు మాత్రమే) | రూ. 4,00,000/- (రూపాయలు నాలుగు లక్షలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ గ్రా॥ & మున్సిపాలిటీ, బ్లాక్ నెం. 11 వద్ద ఆర్‌సిసి మరియు 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన సర్వే నెంలు. 156/A, 156/B, 156/E, 157, 157/A, 157/B, 157/E, 157/A, 157/B, 157/E, 158/A,158/B, E, 158 & 159 లలో 75 చ॥గ॥లు లేదా 62.7 చ॥మీ॥ల (150 చ॥గ॥లలోనిది) విస్తీర్ణము కలిగిన నివాస ప్లాట్ నెం. 245 ఉత్తర భాగము యావదాస్తి. ఉత్తరం: ప్లాట్ నెం. 244/ఎ, దక్షిణం: ప్లాట్ నెం. 245 (దక్షిణ భాగం), తూర్పు: ప్లాట్ నెం. 216, పడమర: 30-0 వెడల్పు రోడ్డు. |

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనలు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్: **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)** వద్ద లభించును.
ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.auctionbazaar.com**

**తేది: 24-06-2026**
**ప్రదేశం: తార్నాక**

**సం/- అధీకృత అధికారి,**
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

# ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణయుగానికి నాంది

## జొన్నగిరి బంగారు గని ప్రాజెక్టును ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సాక్ష్యం , విశాఖపట్నం
ఆంధ్రప్రదేశ్ చరిత్రలో స్వర్ణయుగానికి నాంది పలుకుతూ కర్నూలు జిల్లా జొన్నగిరిలో ఏర్పాటు చేసిన బంగారు గని ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జొన్నగిరిని "స్వర్ణగిరి"గా పేరు మార్చాలని ప్రతిపాదించారు. జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు సంయుక్తంగా రూ.405 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రారంభించడంతో పాటు రెండో దశ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. బంగారు ఖనిజాన్ని తరలించే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా గని ప్రాంతాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి బంగారం వెలికితీత ప్రక్రియను పరిశీలించారు. గనుల నిర్వహణ, బంగారు కడ్డీల తయారీ వరకు జరిగే ప్రక్రియపై సంస్థ ప్రతినిధుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. స్థానిక మహిళలు, యువతకు భారీ మైనింగ్ వాహనాల నిర్వహణపై శిక్షణ ఇస్తున్న కేంద్రాన్ని కూడా సందర్శించారు. ప్రస్తుతం సంవత్సరానికి 400 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్న ఈ ప్రాజెక్టు, తదుపరి దశలో 900 కిలోలకు, అనంతరం రెండు టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోనుంది. ప్రజా సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ రోజు స్వర్ణ అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒకప్పుడు "స్వర్ణగిరి"గా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం



అశోక చక్రవర్తి కాలం నుంచే చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉందని గుర్తు చేశారు.
ఎర్రగుడి ప్రాంతంలో లభించిన అశోక శాసనాలు దీనికి నిదర్శనమన్నారు. బంగారు గని ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, జొన్నగిరిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇక్కడే జ్యువెలరీ పార్కును ఏర్పాటు చేసి విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తామని ప్రకటించారు. రాయలసీమలో డ్రోన్ సిటీ, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, కడప ఉక్కు కర్మాగారం, కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్ వంటి ప్రాజెక్టులతో పారిశ్రామికాభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. రాయలసీమను మళ్లీ "రత్నాల సీమ"గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జొన్నగిరిలో ఉత్పత్తి చేసిన బంగారంతో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌ను జియో మైసూర్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బహూకరించాయి. జొన్నగిరిలో ఉత్పత్తి అయ్యే బంగారాన్ని రాష్ట్రంలోని ఆభరణాల తయారీదారులకే విక్రయిస్తామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి యువతకు మెగా జాబ్ మేళా – కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

సాక్ష్యం , విశాఖపట్నం
విశాఖపట్నం జిల్లా షెడ్యూల్ కులాల కార్యనిర్వాహక సంచాలకుల ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద ఎస్‌సి యువతి, యువకుల కోసం మెగా జాబ్ మేళాను బుధవారం ఎంవీపీ కాలనీలోని ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ అవకాశాలపై యువతకు సమాచారం అందించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న పీఎం ముద్ర యోజన, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ, స్టాండ్ అప్ ఇండియా తదితర స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకాల ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం. సత్య పద్మ, ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిదయ్య, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, ఈఓ, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన యువత ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు.

## విద్యా-వైద్య రంగాల్లో పల్నాడు అగ్రగామిగా నిలవాలి: లంకా దినకర్

సాక్ష్యం , విశాఖపట్నం.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్న "స్వర్ణాంధ్రప్రదేశ్", ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పించిన "వికసిత్ భారత్" సాధనలో భాగంగా విద్యా, వైద్య రంగాల్లో విశేష పురోగతి సాధించి పల్నాడు జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని 20 సూత్రాల పథకం చైర్‌పర్సన్ లంకా దినకర్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. కృతిక శుక్లా,



జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన వైద్య ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, అమృత్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ తదితర పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని, ఈ ఏడాది 80 వేల ఎకరాలను సహజ వ్యవసాయంలోకి తీసుకురావాలని సూచించారు. ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య రంగంలో ఆయుష్మాన్ భారత్, డా. ఎన్టీఆర్ వైద్య సేవల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాతా–శిశు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో శిశు మరణాల రేటు రాష్ట్ర సగటు కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, మాతృ మరణాల రేటును తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.
విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష, పీఎం, తల్లికి వందనం, పీఎం పోషణ్ వంటి పథకాల ద్వారా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతోందని పేర్కొన్నారు. 2026–27 నాటికి జిల్లాలో 484 మోడల్ ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని లంకా దినకర్ సూచించారు.

## రెండేళ్లలో క్రీడలు, యువజన రంగాల్లో విప్లవాత్మక మార్పులు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

సాక్ష్యం, విశాఖపట్నం.
కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో క్రీడలు, యువజన సేవల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిస్తూ పలు కీలక కార్యక్రమాలు అమలు చేసిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.అమరావ



తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, సీఎం ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహం, యువత సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.75 కోట్లతో పలు ప్రాంతాల్లో ఆధునిక క్రీడా సదుపాయాల నిర్మాణం కొనసాగుతోందని చెప్పారు.
అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ.5.60 కోట్లు, ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 429 మందికి రూ.19 కోట్ల ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు. క్రీడాకారుల ఉద్యోగ రిజర్వేషన్లను 3 శాతానికి పెంచడంతో రెండేళ్లలో 819 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46 క్రీడా వికాస కేంద్రాలు పూర్తయ్యాయని, మరో 91 కేంద్రాల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభను గుర్తించేందుకు 31 క్రీడా విభాగాల్లో లీగ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువజన సేవల విభాగం ద్వారా యువజన ఉత్సవాలు, కెరీర్ కౌన్సెలింగ్, నాయకత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాలపై 593 అవగాహన కార్యక్రమాలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర యువసంకల్ప్–2K26 కరపత్రాన్ని విడుదల చేశారు.

# విశాఖ అభివృద్ధిలో మరో మైలురాయి

## – ఎంఐజీ హౌసింగ్ ప్రాజెక్టు, వర్చువల్ రియాలిటీ సెంటర్ నిర్మాణాలకు భూమిపూజ

సాక్ష్యం, విశాఖపట్నం.
విశాఖ నగర అభివృద్ధిలో మరో కీలక అడుగుగా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపడుతున్న ఎంఐజీ హౌసింగ్ ప్రాజెక్టు, వర్చువల్ రియాలిటీ సెంటర్–3 స్టార్ హోటల్ ప్రాజెక్టులకు బుధవారం భూమిపూజ




నిర్వహించారు. ఎండాడ లా కాలేజీ రోడ్డులో వర్చువల్ రియాలిటీ సెంటర్, మిథిలాపురిలో ఎంఐజీ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తర్వాత మధురవాడ పరిసర ప్రాంతాలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ తరహాలో అభివృద్ధి చెందనున్నాయని తెలిపారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనుకూల గమ్యస్థానంగా మారిందని, వి ఎం ఆర్ డి ఎ చేపడుతున్న ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.
వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విశాఖ ఐటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగాలకు కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో వర్చువల్ రియాలిటీ సెంటర్ నిర్మాణం పర్యాటక రంగానికి కొత్త ఊతమిస్తుందని అన్నారు. నగరవాసుల సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో నాణ్యమైన గృహాలను అందించేందుకు ఎంఐజీ హౌసింగ్ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తవుతాయని, వాటి ద్వారా వీఎంఆర్డీఏ కు ఆదాయం సమకూరడంతో పాటు నగర అభివృద్ధికి దోహదం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, కార్యదర్శి మురళీకృష్ణ, ఓఎస్డీ కృష్ణ నాయక్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి దివ్యలత, ముఖ్య గణాంక అధికారి హరిప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదనరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే ప్రాధాన్యం

గంటన్నరపాటు 'డయల్ యువర్ ఎమ్మెల్యే'
ప్రజలతో మంత్రి పార్థసారథి ప్రత్యక్ష సంభాషణ.
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4.51 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి.
ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను సహించబోం.
ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి.

విజయవాడ,జూన్24:
రాష్ట్రంలోనే నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణం, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు.విజయవాడ రూరల్ తాడిగడప 100 ఫీట్ రోడ్డులో ఉన్న సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గంలోని ప్రజలతో పలు కీలక అంశాలపై మంత్రి పార్థసారధి బుధవారం ఉదయం మాట్లాడారు. ప్రజల సమస్యలే ప్రాధాన్యం... గంటన్నరపాటు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' లో ప్రజలతో మంత్రి పార్థసారథి ప్రత్యక్ష సంభాషణ..నూజివీడు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దాదాపు రెండు గంటల పాటు వందలాది మంది ప్రజలతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రతి ఒక్కరి సమస్యను ఎంతో ఓర్పుగా ఆలకిస్తూ, వారికి తగిన భరోసా కల్పించారు.కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, మంచినీటి సమస్యలు, వ్యక్తిగత భూముల వివాదాలు, వయోవృద్ధుల పెన్షన్ల మంజూరు వంటి సమస్యలతోపాటు విద్యార్థులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వారి మొబైల్ నంబర్లు తీసుకుని వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విన్న మంత్రి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు నా వంతు కృషి చేస్తాను అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమం కొనసాగుతున్నంతసేపూ నిరంతరం ఫోన్ కాల్స్ వెల్లువెత్తాయి. వందలాది మందితో మాట్లాడిన తర్వాత కూడా కాల్స్ వస్తూనే ఉన్నప్పటికీ, మంత్రి ఏమాత్రం విసుగు చెందకుండా ప్రజలతో మాట్లాడి, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తూ, పరిష్కార ప్రక్రియను అక్కడికక్కడే ప్రారంభించారు. ప్రజలు కూడా నియోజకవర్గంలో మంత్రి పనితీరును ప్రశంసించడం అభినందనీయంగా చెప్పుకోవచ్చు.నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత కొంతకాలంగా నిలిచిపోయిన రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు (బైపాస్) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ పరిష్కార చర్యలు చేపడుతోందన్నారు. మామిడికాయల రక్షణ కోసం కవర్ల పంపిణీ, పంట బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధిపత్య



రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించడం, నేరాలకు ప్రోత్సాహం ఇవ్వడం సమాజానికి హానికరమని అన్నారు. రాజకీయాలు యువతను అభివృద్ధి, సేవా దృక్పథం వైపు నడిపించాలని సూచించారు.సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రచార ఆర్భాటం కోసం నివాసయోగ్యం కాని ప్రాంతాలు, రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాలు, కొండలు, స్మశానాలు, చెరువుల పరిసరాల్లో కూడా ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల అనేక సమస్యలు ఏర్పడ్డాయని విమర్శించారు. పేదలకు కేటాయించే గృహ స్థలాలు వారి ఉపాధికి అనుకూలంగా, మౌలిక సదుపాయాలు కలిగిన ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం గతంలో కేటాయించిన లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 4.51 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల పీఎంఏవై (అర్బన్) ఇళ్లను పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదేవిధంగా ఖఓంజ–జ 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని, కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల దరఖాస్తుల్లో 8 నుంచి 9 లక్షల మంది అర్హులను గుర్తించామని, వారికి కూడా త్వరలో ఇళ్లను మంజూరు చేసే చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉందని, నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల విషయంలో అంగీకరించిన విధానాన్నే పారదర్శకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా చిన్నపాటి లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు

## బీసీలను అగ్రపథాన నిలబెడతాం: మంత్రి సవిత

సాక్ష్యం, విశాఖపట్నం
రాష్ట్రంలో బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. రెండేళ్ల పాలనలో బీసీ సంక్షేమానికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ నిధులు కేటాయించామని పేర్కొన్నారు.బీసీ విద్యార్థుల కోసం రూ.500 కోట్లతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని, మరో 10 కొత్త గురుకులాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఐఐటీ, నీట్ ప్రవేశాల కోసం ప్రత్యేక ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీసీ హాస్టళ్లలో మెరుగైన వసతి, ఆహారం, మౌలిక సదుపాయాలు కల్పించామని



చెప్పారు. సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, గ్రూప్–1, గ్రూప్–2 వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని, విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో ప్రత్యేక బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బీసీ రక్షణ చట్టం–2026ను తీసుకురానున్నామని మంత్రి సవిత తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు తప్పవని, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రభుత్వం సహించదని మంత్రి సవిత హెచ్చరించారు.

## సమాజంలో మార్పు తెచ్చేందుకే విద్యాశాఖను ఎంచుకున్నా: మంత్రి నారా లోకేష్

సాక్ష్యం, విశాఖపట్నం.
సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతోనే తాను విద్యాశాఖను ఎంచుకున్నానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. దేశంలోనే ఆదర్శవంతమైన "ఆంధ్రప్రదేశ్ విద్యా నమూనా"ను రూపొందించడం తన లక్ష్యమని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తేనే అది



సాధ్యమవుతుందని అన్నారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో దాతల సహకారంతో రూ.1.4 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, గత రెండేళ్లలో విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఇకపై బోధన నాణ్యత, విద్యార్థుల అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక అధ్యయన సామగ్రి అందజేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు విద్యా అనువర్తనం ద్వారా తమ పిల్లల చదువు పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, "మీరు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రి నాకు మంచి మార్కులు వేస్తారు. మీరు చదవకపోతే నాకు మైనస్ మార్కులు వేస్తారు" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. అనంతరం పాఠశాల నిర్మాణానికి సహకరించిన దాతలను మంత్రి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టు లక్ష్మీనరసింహస్వామి సేవలో జగన్

### ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ సిఎం

పులివెందుల,జూన్24: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా వైఎస్ జగన్.. వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్.. గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. కలశ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, ఆలయంలో స్వామివారికి నిర్వహిస్తున్న సుదర్శన హోమంలోనూ పాల్గొన్నారు. ఆలయ కార్యక్రమం అనంతరం సమీపంలోని బండలాగుడు మైదానానికి చేరుకుని రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభిస్తారు.

## సర్ ప్రక్రియలో పేరు తొలగింపు

### రేషన్ నిరాకరణపై సుప్రీం ఆశ్చర్యం

న్యూఢిల్లీ,జూన్24(సాక్ష్యం): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో పిటిషనర్ తరపు న్యాయవాది ఎస్. ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

## ఒకరికి ఒకే ఓటును అమలు చేయండి

### బోగస్ ఓట్లను మాత్రమే తొలగించాలి
### ఎన్నికల ప్రధానాధికారికి బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్,జూన్24(సాక్ష్యం): బీఆర్‌కే భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ప్రత్యేక సవివర ఓటరు జాబితా సవరణపై ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తోపాటు బీఆర్ఎస్ నాయకుడు కురువ విజయ్ సీఈవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 'ఒక వ్యక్తి ఒక ఓటు' సూత్రాన్ని కచ్చితంగా అమలు చేసి, ద్వంద్వ ఓటరు నమోదులను గుర్తించి తొలగించాలని బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘాన్ని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పునాదులను విధ్వంసం చేసేటటువంటిది.. రాజ్యాంగ స్ఫూర్తిని సర్వనాశనం చేసేటటువంటిది. పవిత్రమైన ఎన్నికల ప్రక్రియను పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రక్రియ డూప్లికేట్ ఓటర్లు అని అన్నారు. ఈ బోగస్ ఓటర్లు, డూప్లికేట్‌ఓటర్ల వల్ల పవిత్రమైన ప్రజాస్వామ్య యుత ఎన్నికల ప్రక్రియను సర్వనాశనం చేస్తున్నారో దాన్ని సరిదిద్దడం కోసమే మేం ముందుకొచ్చామని కేంద్ర ఎన్నికల సంఘం పలు మార్లు చెబుతూ ఎస్ఐఆర్ అనే ప్రక్రియను మనముందుకు తీసుకొచ్చింది. కేసీఆర్, బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యులవుతున్నారు. అయితే దీంట్లో కొలిక్కిరాని అందరూ అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే.. బోగస్ ఓట్ల విషయంలో మేం గతంలో జూబ్లీహిల్స్ ఎన్నిక జరిగినప్పుడు చెప్పినం. నిన్న కూడా చెప్పినం. ఇవాళ కూడా చెప్తున్నం. వివిధ రాష్టాల్లో వ్యక్తులకు సంబంధించిన డూప్లికేట్ ఓట్లను డిలీట్ చేసే మెకానిజం ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం దగ్గర లేదు. ఇది పూర్తిగా కూడా ఎస్ఐఆర్ ప్రక్రియను నష్టపరిచేది.. భ్రష్టు పరిచేదే. ఈ విషయాన్ని కేసీఆర్ ఆదేశాల మేరకు చీఫ్ ఎలక్రోరల్ ఆఫీసర్‌కు బీఆర్ఎస్ తరపున మేం విజ్ఞప్తి చేశామన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తి

### వారం రోజులపాటు జైలు శిక్ష విధించిన కోర్టు

నిజామాబాద్,జూన్24(సాక్ష్యం): మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి కోర్టు ఏడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధించిందని ఐదవ టౌన్ ఎస్సై సునీల్ వెల్లడించారు. స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన సమయంలో షేక్ హబీబ్ అనే వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించగా అతడు మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అయినట్లు ఎస్సై వివరించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి బుధవారం ప్రత్యేక జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా కోర్టు శిక్ష విధించిందని వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు సదరు నిందితుడిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు డ్రైవ్ చేయవద్దని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

## నీటి సంపులో పడి మనవరాలి మృతి

### తట్టుకోలేక నానమ్మ గుండెపోటుతో హఠాన్మరణం

జనగామ,జూన్24(సాక్ష్యం): జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. మనవరాలు మృతి చెందిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే నానమ్మ గుండెపోటుతో మరణించింది. అంబేద్కర్ నగర్‌కు చెందిన ప్రియాన్షి (18 నెలల) అనే చిన్నారి ఇంటి ఆవరణలో ఆడుకుంటూ వెళ్లి నీళ్ల సంపులో పడి మృతి చెందింది. మనవరాలి మృతితో ఏడుస్తూ నానమ్మ మారబోయిన నాగమ్మ (65) గుండెపోటుకు గురై మృతి చెందారు. ఒకే కుటుంబంలో ఇద్దరు చనిపోవడంతో అంబేద్కర్ నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## గ్రామంలో రెచ్చిపోయిన వీధి కుక్కలు


### ఆరుగురిపై దాడిచేసి గాయపరచడంతో ఆస్పత్రికి తరలింపు

జగిత్యాల,జూన్24(సాక్ష్యం): జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుడిసెల పేట గ్రామంలో బుధవారం పిచ్చికుక్కలు రెచ్చిపోయాయి. వీర విహారం చేసి ఆరుగురిని తీవ్రంగా గాయపరిచాయి. గుడిసెల నరసమ్మ ముఖంపై తీవ్రంగా గాయం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉంది. మరో ఐదుగురిని చాతిలో , తలకు, ముఖం, కాళ్లకు పై దాడి చేయగా గాయాలయ్యాయి. వీరందరినీ హుటాహుటినా అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ దవఖానాకు తరలినీచి చికిత్స అందిస్తున్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్24(సాక్ష్యం): శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం



ధర్వేశిపురంలో బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.




# అన్ని శాఖలు సమన్వయంతో బోనాలను విజయవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ గారు బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచ్ఆర్ డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్/బీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొ÷-టటెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్టతో కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ద్వారా బోనాల ఉత్సవాలు జరిగే ప్రాంతాలకు రాష్ట్రం నలుమూలల నుంచి తాకిడి వుండే పరిస్థితుల నేపథ్యంలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరారు.

÷ఎఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల నిధులు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో



ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే ఖమ్మం జిల్లాకు, కొత్త గూడెం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరిలోని నీటిని ఒడిసిపట్టి మొత్తం సస్యశ్యామలం కావాలి..

ఖమ్మం జిల్లా రూపు రేఖలను మార్చాలనే ప్రయత్నం కేసీఆర్ బలంగా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞంలో భాగంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ అనే రెండు ప్రాజెక్టులకు రాళ్లు వేసి పోయారు. కానీ చేసింది పెద్దగా ఏం లేదు. కానీ కేసీఆర్ ఎవరో సంబంధం లేని నాయకుల పేర్లు ఎందుకని ఆలోచన చేసి మీ జిల్లా మొత్తం తెలంగాణకు ఆరాధ్య దైవమైన భద్రాద్రి సీతారామ స్వామి వారి పేరు మీద సీతారామ ప్రాజెక్టు అని పెట్టి మన జిల్లాకు 7 లక్షల ఎకరాలకు.. కొత్తగా నాలుగురన్నర లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు.. ఎన్ఎస్పీల కింద కాలువల కింద ఉండే వ్యవసాయాన్ని స్థిరీకరించడానికి 2.50 లక్షల ఎకరాలకు మొత్తంగా 7 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. అందులో మీ సత్తుపల్లిలో 90 వేల ఎకరాల స్థిరీకరణ 40 వేల ఎకరాలు మొత్తం కలిపి లక్షా 30 వేల ఎకరాలు సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మొట్టమొదటి ఫలితం అందుకునే నియోజకవర్గం మీ సత్తుపల్లి అని కేటీఆర్ అన్నారు. ఒకటి రెండు కాదు దాదాపు 10వేల కోట్ల రూపాయలతో ప్రారంభమైంది సీతారామ ప్రాజెక్టు. అందులో 8 వేల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వమే ఖర్చు పెట్టింది. అంటే 80 శాతం నిధులు మనం ఇప్పటికే ఖర్చు పెట్టాం. మరి ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మొత్తం కాంగ్రెస్‌కే గెలుపు అందించిన తర్వాత వాళ్లు మనకేం ఇచ్చారు.. ఇవాళ ఖమ్మం జిల్లా రైతులు ఆలోచన చేయాలి. జిల్లా నుంచి ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, రెవెన్యూ మంత్రి.. ముగ్గురు మంత్రులున్నారు. పవర్‌ఫుల్ పోర్ట్‌పోలియోల్లో ఉన్నారు.. పవర్ అంతా ఖమ్మం జిల్లాలోనే ఉందట. కానీ ఖమ్మం జిల్లా ప్రజలకు ఏం ఒరిగింది. ఖమ్మం జిల్లా రైతులకు ఏం జరిగింది.. దయచేసి మీరు ఆలోచించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు భూసేకరణ

### భూములను పరిశీలించిన పరిగి, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు

వికారాబాద్,జూన్24(సాక్ష్యం): రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక ముందడుగు పడింది. ఈ పథకంలో భాగంగా నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. సయ్యద్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భూములను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి భూసేకరణ, సర్వే ప్రక్రియ, ముంపు ప్రాంతాల గుర్తింపు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం దాదాపు 2,919 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు తేల్చారు. ఈ మేరకు భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముమ్మరంగా కసరత్తు చేయనున్నారు. 2.80 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక భాగంగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే దక్షిణ తెలంగాణలోని దాదాపు 4.97 లక్షల హెక్టార్ల భూములకు సాగునీరు అందనుంది. సాగునీటితో పాటు ఈ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం లభించనుంది.? రిజర్వాయర్ నిర్మాణంతో పరిగి, వికారాబాద్, తాండూరు రైతుల పొలాలు సస్యశ్యామలం అవుతాయని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనా లను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి , చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీసారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది.



ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్ కు నీళ్ళు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమిషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీసారు. 16.94 టీఎంసీల కేటాయింపులో సుమారు 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుంటున్నది. ఇంత ద్రోహం జరుగుతుంటే మీరు, మీ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం తెలంగాణా ప్రయోజనాలకు ద్రోహం తలపెట్టడం కాదా అని లేఖలో పేర్కొన్నారు.

తమ జల హక్కులను కాపాడుకోవడానికి మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి తీసుకురావద్దని హెచ్చరిస్తున్నాం.స్వార్ధ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రతి నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పాలమూరు రైతాంగం భవిష్యత్తు కోసం, తెలంగాణ జల హక్కులను కాపాడటం కోసం బీఆర్ఎస్ నిర్విరామ పోరాటం చేస్తుంది. ఎంత దూరం దాకా అయినా వెళ్లి కొట్లాడుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

## నిజామాబాద్‌లో అనూహ్యఘటన

### కస్టమర్‌లో వచ్చి కారుతో ఉడాయింపు

నిజామాబాద్,జూన్24(సాక్ష్యం): కారు కిరాయకు మాట్లాడుకున్న వ్యక్తి డ్రైవర్ దిగి అరటి పళ్లు తెచ్చేలోగా రారుతో ఉడాయించాడు. ఈ ఘటన నిజామాబాద్‌లో జరిగింది. రోడ్డు పక్కన కారు ఆపి అరటి పళ్లు తెచ్చేలోపే కారు మాయమైన సంఘటన నిజామాబాద్ పట్టణంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. కుద్రిత్ బేగ్ అనే వ్యక్తి కారు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఎప్పటి లాగే కిరాయి కోసం పట్టణంలోని చెన్నై షాపింగ్ మాల్ వద్దనున్న అడ్డా వద్ద కారును నిలిపాడు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వచ్చి నాందేడ్‌కు వెళ్లాలని కుద్రిత్ బేగ్ కారును రూ.4 వేలకు కిరాయికి కుదుర్చుకున్నాడు. కారు గాంధీ చౌక్ వద్దకు రాగానే సదరు కస్టమర్ అరటి పండ్లు తెమ్మని డ్రైవర్ కుద్రిత్ బేగ్‌ను కోరాడు. కారు పక్కకు ఆపి అరటి పండ్లు తీసుకుంటుండగా కిరాయి కుదుర్చుకున్న వ్యక్తి కారుతో పరారయ్యాడు. మోసపోయానని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వర్షాకాలంలో పోలీసులకు ఆసరా

### రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన కమిషనర్

రామగుండం,జూన్24(సాక్ష్యం): రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వర్షాకాలంలో విధి నిర్వహణకు ఉపయోగపడే రెయిన్‌కోట్లను కమిషనర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎండనకా, వాననకా రాత్రింబవళ్లు కష్టపడి విధులు నిర్వహించే సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విధి నిర్వహణ సమయం లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్,మల్లేశం,రమేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ విజయానికి నిదర్శనం: నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్, జూన్ 24 (సాక్ష్యం):** మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మల్లాపూర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు కనిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి నిజమైన నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు దంతూరి రాజు గౌడ్, చౌదరిపల్లి పర్వతాలు, కోయగూర బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీ.జీ. సుదర్శన్, మక్తల బాలరాజ్ గౌడ్, మెరుపుల బాలరాజ్ గౌడ్, కప్పర





సాయి, బెల్లం శ్రీను, కోయలకొండ రాజేష్, ఎస్‌వీ కిట్టు, సురేష్ గౌడ్, టిల్లు ముదిరాజ్, మనోహర్, ఫిరోజ్, నిక్కీ గౌడ్, శైలజ, సోని, నిర్మల రెడ్డి, లావణ్య, ఇష్రత్ బాను, సునీత తదితరులు పాల్గొన్నారు.

## 27న సీఎం చంద్రబాబు దోర్నాల పర్యటన..?

• వెలిగొండ పనుల పరిశీలన, నిర్వాసితులకు ప్యాకేజీ పంపిణీ

**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 27న దోర్నాల మండలంలో పర్యటించనున్నాడు. వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు ప్రాజెక్ట్ నిర్వాసితులకు ప్యాకేజీ పంపిణీ చేయనున్నాడు. ఈ పర్యటన ఏర్పాట్ల పై బుధవారం నాడు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి స్థల పరిశీలన చేశాడు. బుధవారం ఉదయం మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డీఎస్పీ నాగరాజు, డీఆర్ఓ శివరాం రెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ ఎస్ఈతో కలిసి ఎరిక్షన్ బాబు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు పై అధికారులు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు



చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమకు సాగు, త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత. పెండింగ్ పనులు వేగవంతం చేయడంతో పాటు నిర్వాసితులకు న్యాయం చేసేందుకు సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నాడు.

**సీమ ఆశల యాత్ర..**

దశాబ్దాల కల వెలిగొండను నిజం చేయడానికి నడుం బిగించిన యోధుడు వస్తున్నాడు కరువు నేల కన్నీళ్లు తుడిచి



పచ్చని పంటలు పండించాలని కలలుగన్న నాయకుడు వస్తున్నాడు హామీలతో కాదు, చేతలతో చరిత్ర రాయడానికి వస్తున్నాడు అతడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. 27న దోర్నాల పర్యటన రాయలసీమ రైతాంగానికి కొత్త భరోసా ఇవ్వనుంది.. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ దోర్నాల మండల కన్వీనర్ షేక్ మాబు మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రత కొనసాగించాలి

• ఓయూ విద్యార్థి నాయకుల డిమాండ్

**సికింద్రాబాద్, జూన్ 24 (సాక్ష్యం ):** మాజీ ఐపీఎస్ అధికారి, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రస్తుతం కల్పిస్తున్న భద్రతను, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని కొనసాగించాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నాయకుడు రుద్రవరం సునీల్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 26 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు గత ప్రభుత్వాలు భద్రతా కారణాల దృష్ట్యా బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, సెక్యూరిటీ సిబ్బందిని కల్పించాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ భద్రతను తొలగించే ప్రయత్నాలు



జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్నందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఆయన భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రాణాలకు ఏవైనా హాని జరిగితే అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. భద్రత కొనసాగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమాజం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూ అధ్యక్షుడు మొగిలిపాక నవీన్, విద్యార్థి నాయకులు భూషిపాక గణేష్, ఏరోళ్ల రామచంద్రం, కుమార్ షాను, లింగాల అనిల్ రాజ్, ఈసంపల్లి రాజు, దాసు, చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, ప్రవీణ్, కరుణాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్... ఓ జ్ఞాపకం, ఓ బాధ

వాన పడితే ఆనందమే రా బిడ్డా...
కానీ ఆ వానతో పాటు వచ్చిన ఉక్కపోత,
ఊపిరి ఆడనీయని గాలిలేని రోజులు చూస్తుంటే
మన హైదరాబాద్ ఏదో కోల్పోతుందనిపిస్తుంది.

ఒకప్పుడు హైదరాబాద్ అంటే
గుట్టలు... చెట్లు... చిలకల కిలకిలలు...
సాయంత్రం ఐతే చల్లని గాలి,
చలికాలం ఐతే దుప్పటి వెతికే చలి,
ఎండాకాలం ఐతే చెట్టు నీడలో కూర్చుంటే
సరిపోయే ఎండ.

ఇప్పుడు ఏముంది?

ఎటు చూసినా కాంక్రీట్ అడవులు...
ఆకాశాన్ని తాకే అపార్ట్మెంట్లు...
గాలి తిరిగే దారులే మూసుకుపోయాయి.
ఒకప్పుడు గాలి కోసం చెట్టు కిందికి వెళ్లేవాళ్లం,
ఇప్పుడు గాలి కోసం ఏసీ దగ్గరికి వెళ్తున్నాం.

ఉద్యోగానికి వెళ్లే ప్రయాణమే యుద్ధం,
తిరిగి ఇంటికి చేరుకోవడమే మరో యుద్ధం.
రోజులో సగం ట్రాఫిక్‌లోనే గడిచిపోతుంది.
బతకడానికి పని చేస్తున్నామా...
లేక పని చేయడానికే బతుకుతున్నామా...
అనే సందేహం వస్తుంది.

ఒకప్పుడు రైతు బజార్‌లో
తాజా కూరగాయలు, ఆకుకూరలు తీసుకొచ్చి
సంతోషంగా ఇంటికి వెళ్లేవాళ్లం.
ఇప్పుడు పల్లెటూర్లలో కూడా
సూపర్ మార్కెట్లు, ప్యాకెట్లలో జీవితం.

ఒకప్పుడు స్కూల్ ఫీజు వేల్లో ఉండేది,
ఇప్పుడు లక్షల్లో ఉంది.
పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు
ప్రస్తుతాన్ని తాకట్టు పెడుతున్నారు.

నెమ్మదిగా హైదరాబాద్
ముంబై అడుగుజాడల్లో నడుస్తోంది.

అభివృద్ధి పెరుగుతోంది...
కానీ మనశ్శాంతి తగ్గుతోంది.

ఒకప్పుడు వీధుల్లో పరుగులు తీసిన పిల్లలు,
ఇప్పుడు నాలుగు గోడల మధ్య
పెరుగుతున్నారు.
పక్షుల కిలకిలలు వినాల్సిన వయసులో
మొబైల్ నోటిఫికేషన్లు వింటున్నారు.

లక్షలు జీతాలు వస్తున్నాయంటారు...
కానీ ఆ జీతాల్లో ఆనందం ఎంత?
అద్దెలు, ఈఎంఐలు, అప్పులు, ఒత్తిళ్లు
అన్నీ తీసేస్తే మిగిలేది ఎంత?

టీమ్ లీడర్ టార్గెట్లు,
మేనేజర్ ఒత్తిళ్లు,
రేపటి ఉద్యోగం ఉంటుందో లేదో అన్న
భయం...
ఇవన్నీ కలిపి
నేటి ఉద్యోగి జీవితాన్ని మౌన యుద్ధంగా
మార్చేశాయి.

హైదరాబాద్ పెరగాలి...
కానీ చెట్లు నరికి కాదు.

సంపద రావాలి...
కానీ మనశ్శాంతి పోగొట్టి కాదు.

పిల్లలు చదవాలి...
కానీ బాల్యాన్ని కోల్పోయి కాదు.

అభివృద్ధి కావాలి...
కానీ మనిషి ఊపిరాడకుండా కాదు.

హైదరాబాద్ మారుతోంది...
కానీ ఈ మార్పులో
మన నగరం పెద్దదవుతుందా?
లేక మన జీవితాలు చిన్నవుతున్నాయా?

**అదే ఇప్పుడు ప్రతి హైదరాబాద్ వాసి మనసులో**
**ఉన్న ప్రశ్న...! ఉమా వర్మ**

## రోడ్డు ప్రమాదాలకు చెక్..

• భద్రతా పనులు వేగవంతం చేయాలి
• అధికారులకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశం

**మహబూబ్‌నగర్, జూన్ 24 (సాక్ష్యం బ్యూరో)** జిల్లాలో జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు చేపట్టిన రోడ్డు భద్రతా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు స్థితిపై ఆరా తీసిన కలెక్టర్, గంగాపూర్ సమీపంలోని ఎన్‌హెచ్-167పై డివైడర్ నిర్మాణం, రంబుల్ స్ట్రిప్‌ల ఏర్పాటు, అమిస్తాపూర్ వద్ద శ్మశానవాటిక తరలింపు, కొయిల్‌కొండ జంక్షన్ భద్రతా చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రతిపాదించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతులను వెంటనే సాధించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అశోక్ టాకీస్ వద్ద మీడియన్ ఏర్పాటు, బాలానగర్ ఫ్లైఓవర్ పనుల పురోగతి, రాజాపూర్ వై-ఫ్లైఓవర్, ముదిరెడ్డిపల్లి అండర్‌పాస్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఎన్‌హెచ్-44పై పెద్దాయిపల్లి, రంగారెడ్డిగూడెం, పోలేపల్లి, మాచారం జంక్షన్లలో ప్రమాద నివారణ చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. మూసాపేట్ జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అదనపు హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు, బ్యారికేడ్లు



ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. భూత్పూర్, జడ్చర్ల ఫ్లైఓవర్ జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు, పాదచారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించిన కలెక్టర్, పొన్నాకల్ జంక్షన్ వద్ద ప్రమాదకర మలుపు కారణంగా అదనపు రంబుల్ స్ట్రిప్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. బైపాస్ రోడ్డులోని మీడియన్ క్రాసింగ్‌ల వద్ద సోలార్ లైటింగ్ ఏర్పాట్లను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భద్రతా చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంధ్య, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, రోడ్డు భద్రత నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా నిలిపివేత

• ఎన్‌హెచ్-44 పనుల ప్రభావం..
• 49 గ్రామాల్లో నీటి సరఫరా అంతరాయం

**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో)** జాతీయ రహదారి-44 విస్తరణ పనుల నేపథ్యంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ మార్పిడి చేపట్టనున్నందున మహబూబ్‌నగర్ జిల్లాలోని 49 గ్రామాలకు 48 గంటల పాటు తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వహక అభియంత డి. శ్రీనివాస్ తెలిపారు. భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామ సమీపంలో ఎన్‌హెచ్-44 బ్లాక్‌స్పాట్ రోడ్ వైండింగ్ పనుల కారణంగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను మార్చాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పనులు జూన్ 25 ఉదయం 8 గంటలకు ప్రారంభమై జూన్ 27 ఉదయం 8 గంటల వరకు కొనసాగనున్నాయని పేర్కొన్నారు. మరమ్మత్తు, పైప్‌లైన్ మార్పిడి పనుల కారణంగా అడ్డాకుల మండలంలోని 19 గ్రామాలు, భూత్పూర్ మండలంలోని 11 గ్రామాలు, మూసాపేట మండలంలోని 19 గ్రామాలు కలిపి మొత్తం 49 గ్రామాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని పేర్కొన్న ఆయన, ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకుని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అనాథ చిన్నారుల మధ్య ఘనంగా రోనాల్డ్ రోస్ జన్మదిన వేడుకలు

• టచ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**మహబూబ్‌నగర్, జూన్ 24 (సాక్ష్యం బ్యూరో)** మహబూబ్‌నగర్ జిల్లా మాజీ కలెక్టర్, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న డి. రోనాల్డ్ రోస్ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని అప్పనపల్లిలో టచ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ పిల్లల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం చిన్నారులకు పండ్లు, స్వీట్లు, భోజనాలు పంపిణీ చేసి వారితో సంతోష క్షణాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా టచ్ ఎన్జీఓ ప్రతినిధి కుసుమ యాదమ్మ మాట్లాడుతూ, సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రోనాల్డ్ రోస్ అందిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సేవా స్ఫూర్తి, పరిపాలనా నైపుణ్యం, సమాజం పట్ల ఉన్న అంకితభావంతో ఆయన ముందుకు సాగుతున్న తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అనాథ చిన్నారుల మధ్య ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించడం ద్వారా సేవాభావం, మానవత్వం, ప్రేమాభిమానాల గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పినట్లైందని తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేసే వ్యక్తులకు రోనాల్డ్ రోస్ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రోనాల్డ్ రోస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుసుమ యాదమ్మ, హేమచంద్రుడు, జీహెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ ఎదిరా ప్రతినిధులు, డా. బి. వెంకటయ్య (డీటీఎం), కిరణ్, శివ, రాము, సాత్విక్, ప్రశాంతి, సోమనాథ్, ఆర్ఫన్ హోమ్ నిర్వాహకుడు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల ప్రత్యేక డ్రైవ్

• 15 మంది మైనర్ వాహనదారులకు కౌన్సెలింగ్ • తల్లిదండ్రులకు హెచ్చరిక

**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో )** మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో మొత్తం 15 మంది మైనర్ వాహనదారులను గుర్తించారు. ప్రత్యేక డ్రైవ్‌లో పట్టుబడిన మైనర్లను, వారి తల్లిదండ్రులను బుధవారం మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ట్రాఫిక్ పోలీసులు తల్లిదండ్రులకు వివరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న పోలీసులు, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## పోలీస్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ చాటిన సిబ్బంది

• సాంకేతిక నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక పోటీలు

**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో )** పోలీస్ సిబ్బందిలో విధి నిర్వహణ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యాలు, వృత్తిపరమైన ప్రతిభను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో జిల్లా స్థాయిలో పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఐపీఎస్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో వివిధ విభాగాలకు చెందిన పోలీసు సిబ్బంది తమ ప్రతిభను ప్రదర్శించారు. డ్యూటీ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో శాస్త్రీయ ఆధారాల సేకరణ, సంఘటన స్థల పరిశీలన, సాక్ష్యాధారాల పరిరక్షణ అంశాలపై పోటీలు నిర్వహించారు. యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో అనుమానాస్పద వస్తువులను గుర్తించడం, భద్రతా తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాలను అంచనా వేశారు. డాగ్ స్క్వాడ్ పోటీల్లో శిక్షణ పొందిన శునక బృందాలు ట్రాకింగ్, నేరస్థుల గుర్తింపు, ఆధారాల అన్వేషణలో తమ నైపుణ్యాలను



ప్రదర్శించాయి. కంప్యూటర్ అవేర్‌నెస్ విభాగంలో డిజిటల్ టెక్నాలజీ వినియోగం, డేటా నిర్వహణ, కంప్యూటర్ పరిజ్ఞానంపై సిబ్బంది ప్రతిభను పరీక్షించారు. అలాగే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగాల్లో సంఘటన స్థలాలను సాక్ష్యాధారాలతో సమగ్రంగా నమోదు చేసే నైపుణ్యాలను అంచనా వేశారు. ఆధునిక పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఎంత ముఖ్యమో ఈ పోటీల ద్వారా వెల్లడైంది. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, అప్రమత్తత, సమర్థత కలిగిన పోలీసు బలగాలే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలవని పేర్కొన్నారు. డ్యూటీ మీట్‌ల ద్వారా సిబ్బందిలో నైపుణ్యాలు మరింత మెరుగై పోలీసింగ్ నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## టేక్మాల్ మండల నూతన ఎంపీడీవోగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

**మెదక్ జిల్లా,టేక్మాల్, జూన్ 24:( సాక్ష్యం న్యూస్ )** టేక్మాల్ మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా జె. సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించడంతో పాటు మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను



సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచి, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని జె. సత్యనారాయణ తెలిపారు.

## పాఠ్యపుస్తకాల వ్యాపారంపై చర్యలు తీసుకోవాలి





**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (జూన్ 24)** ప్రైవేటు విద్యాసంస్థల్లో చట్టవిరుద్ధంగా సాగుతున్న పాఠ్యపుస్తకాల వ్యాపారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఓ నెంబర్ 91 ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాల వ్యాపారం నిషేధమై ఉన్నప్పటికీ, యాజమాన్యాలు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు, టై, బెల్టు తదితర వస్తువులను మనమానపు ధరలకు అమ్ముతూ లక్షల రూపాయల లాభాలు గడిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇటువంటి అక్రమాలను అడ్డుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు కమిషన్ల కోసం విద్యాసంస్థల యాజమాన్యాలకు అండగా నిలుస్తున్నారని మండిపడ్డారు. మధ్యతరగతి కుటుంబాల వార్షిక ఆదాయంలో 40 శాతానికి పైగా స్కూల్ ఫీజులు, పాఠ్యపుస్తకాలకే వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇది సామాన్య ప్రజల జీవనోపాధికే ముప్పు తెస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, పాఠ్యపుస్తకాల అక్రమ వ్యాపారాన్ని అధికారులు అరికట్టాలన్నారు.

## కెజీబీవీ, పీహెచ్‌సీలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- అనుమతి లేకుండా గైర్హాజరైన స్పెషల్ ఆఫీసర్‌కు షోకాజ్ నోటీస్





**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో )** జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం గండీడ్ మండలంలో పర్యటించి మహమ్మదాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), గండీడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా, వైద్య సేవల అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా మహమ్మదాబాద్ కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా స్పెషల్ ఆఫీసర్ కుమారి శివలీల విధులకు గైర్హాజరైనట్లు గుర్తించి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సంబంధిత అధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. పాఠశాల తనిఖీ సందర్భంగా కొందరు ఉపాధ్యాయులు తరగతి గదులకు బదులుగా వరండాలో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే తమ తరగతుల్లోకి వెళ్లి బోధన నిర్వహించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ టైమ్‌టేబుల్ ప్రకారం పాఠాలు బోధించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. 10వ తరగతి, 8వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ బోధన నాణ్యత, మౌలిక సదుపాయాలు, అల్పాహారం నాణ్యత, వేసవి సెలవుల అనంతరం హాజరు, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్వహణ, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

**స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్:**

కూరగాయలు, ఇతర సామగ్రిని పరిశుభ్రంగా, క్రమబద్ధంగా నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కేజీబీవీ నూతన భవన పనులను తనిఖీ చేసి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించడంతో పాటు మండల విద్యాధికారి నిరంతరం పర్యవేక్షించి నివేదికలు అందించాలని సూచించారు.

**పీహెచ్‌సీలో వైద్య సేవలపై ఆరా.!**

అనంతరం గండీడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, రోజువారీ ఓపీ నమోదు, మందుల లభ్యత, గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసవం జరిగిన ఓ మహిళతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయా అని పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జనార్దన్, వైద్యాధికారి డా. చందు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల సంక్షేమమే లక్ష్యం

- ఎంఈఓ వెంకటేశ్వర్లు





**మునగాల, జూన్ 24 ( సాక్ష్యం):** మునగాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ(కేజీబీవీ) పాఠశాలలో విద్యార్థినులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, కార్పెట్లు, ఉలెన్ బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిడతల వెంకటేశ్వర్లు (ఎంఈఓ)తో పాటు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత విద్యార్థినులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థినులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. అలాగే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- రోడ్డు భద్రతా నియమాల పాటింపులో పోలీసులు ఆదర్శంగా నిలవాలి: ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో ) :** నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవలందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసుల వివరాలను పరిశీలించారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహణలో లోపాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి తెలియజేయవచ్చని చెప్పారు. రోడ్డు భద్రతా నియమాల పాటింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎస్పీ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ వినియోగించాలని ఆదేశించారు. విధి నిర్వహణలోనే కాకుండా వ్యక్తిగత ప్రయాణాల్లో కూడా రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వినియోగిస్తున్న హెల్మెట్లను స్వయంగా తనిఖీ చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ తన పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండి, సిబ్బందితో సమన్వయం పెంచుకొని సమర్థవంతమైన పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ విజయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..!

- ఎక్సైజ్ ఏఎస్పి ఆనంద రెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 24,( సాక్ష్యం ప్రతినిధి ):** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సహాయ ఎక్సైజ్ సూపరింటిండెంట్ ఎస్ ఆనంద్ రెడ్డి అన్నారు. బుధవారంమిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎక్సైజ్ శాఖఆధ్వర్యంలో విద్యార్థులకు "డ్రగ్స్ వాడకం – దుష్పరిణామాలు" అనే అంశంపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగాఏ ఎస్ పి ఎస్. ఆనంద్ రెడ్డి, మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్ లు మాట్లాడుతూ యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును డ్రగ్స్ మహమ్మారి నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను క్రమశిక్షణతో నేర్చుకోవాలని, ఎలాంటి వ్యసనాలకులోనుకాకుండా చదువుపైనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగించే వారు, విక్రయించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాల సరఫరా లేదా వాడకంపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్క విద్యార్థి ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు జె. రాఘవేందర్ గౌడ్, ఎస్.కె పర్వీన్, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ గౌడ్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావుర్య, సంతోష్, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద, జానయ్య, స్వామి, మీనా, జంగయ్య, లక్ష్మణ్, భవాని, రేణుక, తనుజ, పేరయ్య, మంగమ్మ, ఎక్సైజ్,పోలీస్ సిబ్బంది భాస్కర్ మరియు పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండె స్పందనలో అసాధారణతలను నిర్లక్ష్యం చేయొద్దు

- ఆధునిక కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజీ సేవలు అందిస్తున్న యశోద హాస్పిటల్స్




**మహబూబ్ నగర్ జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో )** గుండె స్పందనలో వచ్చే అసాధారణతలు (హార్ట్ రిథమ్ డిసార్డర్స్ ) నిర్ధారణ, చికిత్స మరియు నివారణలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజీ విభాగం యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందిస్తోంది. ఈ విభాగానికి నాయకత్వం వహిస్తున్న డా. ఎం.ఎస్. చంద్రమౌళి, కన్సల్టెంట్ కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ మరియు హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్, గుండె స్పందన వ్యాధుల చికిత్సలో విశేష అనుభవం కలిగి ఉన్నారు. క్లిష్టమైన ఎలక్ట్రోఫిజియాలజీ విధానాలు, అబ్లేషన్లు, పేస్‌మేకర్ మరియు డివైస్ థెరపీలలో ప్రత్యేక నైపుణ్యంతో రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే **వైద్యులను సంప్రదించండి**

- గుండె దడ (పల్పిటేషన్స్)
- గుండె వేగంగా కొట్టుకోవడం
- గుండె కొట్టుకోవడం తప్పిపోతున్నట్లు అనిపించడం
- తల తిరగడం
- స్పృహ కోల్పోవడం (సున్కాపే)
- తరచూ అలసట, నీరసం
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది
- గుండె వైఫల్యం (హార్ట్ ఫెయిల్యూర్)
- కుటుంబంలో అకస్మిక గుండె మరణ చరిత్ర

**చికిత్స పొందే ప్రధాన వ్యాధులు:**

- ఎట్రియల్ ఫిబ్రిలేషన్ (అట్రయల్ ఫైబ్రిల్లేషన్)
- సుప్రావెంట్రిక్యులర్ టాకీకార్డియా (ఎస్ వి టి)
- వెంట్రిక్యులర్ టాకీకార్డియా (విటి)
- బ్రాడీకార్డియా
- హార్ట్ బ్లాక్స్
- జన్యుపరమైన గుండె స్పందన వ్యాధులు
- గుండె వైఫల్యం
- అకస్మిక గుండె మరణ ప్రమాదం ఉన్న రోగులు

**అందుబాటులో ఉన్న ఆధునిక సేవలు:**

ఎలక్ట్రోఫిజియాలజీ స్టడీ (ఈ పి ఎస్): గుండె విద్యుత్ వ్యవస్థను విశ్లేషించి సమస్య మూలాన్ని గుర్తించే ప్రత్యేక పరీక్ష. క్యాథెటర్ అబ్లేషన్: ఎస్ వి టి డబ్ల్యు పి డబ్ల్యు, ఎట్రియల్ ఫ్లట్టర్, ఎట్రియల్ ఫిబ్రిలేషన్ మరియు వెంట్రిక్యులర్ టాకీకార్డియా వంటి సమస్యలకు ఆధునిక చికిత్స.

**ఎట్రియల్ ఫిబ్రిలేషన్ అబ్లేషన్:** అత్యాధునిక 3-డి మ్యాపింగ్ సిస్టమ్స్ సహాయంతో నిర్వహించే ప్రత్యేక ప్రక్రియ.

వెంట్రిక్యులర్ టాకీకార్డియా అబ్లేషన్: ప్రాణాపాయ గుండె స్పందన **వ్యాధులకు అధునాతన చికిత్స.**

పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్: సింగిల్ ఛాంబర్, డ్యూయల్ ఛాంబర్ మరియు కండక్షన్ సిస్టమ్ పేసింగ్ పద్ధతులు.

లీడ్‌లెస్ పేస్‌మేకర్: వైర్లు లేకుండా అమర్చే అత్యాధునిక పేస్‌మేకర్.

ఐసిడి (ఇంప్లంటబులే కార్డీఓవర్టర్ డిఫైబ్రిల్లేటర్): అకస్మిక గుండె మరణాన్ని నివారించే ప్రాణరక్షక పరికరం.

సిఆర్‌టి (కార్డియాక్ రేసించరోనిజేషన్ థెరపీ ): గుండె వైఫల్య రోగులలో గుండె పనితీరును మెరుగుపరిచే ప్రత్యేక చికిత్స. డా. ఎం.ఎస్. చంద్రమౌళి మాట్లాడుతూ "గుండె స్పందనలో వచ్చే అసాధారణతలను చాలామంది సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. అయితే తల తిరగడం, స్పృహ కోల్పోవడం, గుండె దడ లేదా శ్వాస ఇబ్బంది వంటి లక్షణాలు తీవ్రమైన రిథమ్ సమస్యలకు సంకేతాలు కావచ్చు. ఆధునిక ఎలక్ట్రోఫిజియాలజీ చికిత్సల ద్వారా చాలా మంది రోగులు పూర్తిస్థాయి ఆరోగ్యాన్ని తిరిగి పొందగలుగుతున్నారు. సరైన సమయంలో నిపుణులను సంప్రదించడం అత్యంత ముఖ్యము" అని తెలిపారు. సంప్రదించవలసిన వారు యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ శాఖ మేనేజర్ రోహిత్ కుమార్ రామ్‌టెంకి -- బి. సుదర్శన్ రెడ్డి లను సంప్రదించాలని సూచించారు.

## తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం





**దేవరకొండ, పీఏ పల్లి మండలం, జూన్ 25(సాక్ష్యం)** పి ఏ పల్లి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామ వీరూా (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల) నందు ఈరోజు ప్రీ-ప్రైమరీ మరియు ఒకటో తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏ పల్లి మండల విద్యాధికారి (వీజూా) డి. రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలోని విద్యార్థులందరికీ మెరుగైన, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్ కృష్ణమ్మ ఆంజనేయులు గారిని, ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల సంఖ్యను ఇంకా వీలైనంత ఎక్కువగా పెంచేలా ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కృష్ణమ్మ ఆంజనేయులు గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎవీ) చీ. రామాంజనేయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరి సహకారంతో విద్యార్థులకు అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యను అందిస్తామని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్ తో పాటు ాూాాజ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు ా. విమల, ౖా. సబిత, చీ. ప్రశాంతి, సిఆర్పి (జూా) లింగయ్య, ఆయా గిరిజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ (సాక్ష్యం జూన్ 24)** జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారుల (ఎంఈఓలు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా గుర్తించిన విద్యార్థులందరినీ పాఠశాలల్లో చేర్పించి, వారికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో తరచూ సమావేశాలు నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని, వారి కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని సూచించారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) మరియు మోడల్ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యారంగంలో జిల్లా అన్ని అంశాల్లో ముందంజలో ఉండేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సత్యనారాయణమూర్తి, కోఆర్డినేటర్లు పూర్ణచందర్, వెంకటేశ్వర్లు, గాయత్రి, సురేష్, డీఎస్ఓ అప్పారావుతో పాటు వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీఎల్‌ఎలకు ఓరియంటేషన్ శిక్షణ



**నిడమానూరు ,జూన్24(సాక్ష్యం):** నిడమానూరులో ఎస్ఐఆర్ లో భాగంగా బూత్ స్థాయి అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓరియంటేషన్ శిక్షణ తహశీల్దార్ జంగాల కృష్ణయ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎస్ఐఆర్ లో భాగంగా బూత్ స్థాయి అధికారులు నిర్వహించే ఓరియంటేషన్ గురువారం నుంచి ప్రతి ఒక్కరూ ఇంటింటికీ తిరిగి ఓట్ల ప్రక్రియను నిర్వహిస్తారని చెప్పారు. అదేవిధంగా ప్రజలు అధికారులకు ఇచ్చే ఇన్యుమరేషన్ ఫామ్ ను జాగ్రత్తగా చదివి, నింపి ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ ఈ ఫామ్ తీసుకోవాలని సూచించారు.

## 'హైడ్రా' తెచ్చి అయినా..
# చెరువుల కబ్జాలు కట్టడి చేయండి..!

● ఆర్డీఓకి వినతి చేసిన సిపిఐ నాయకులు





**మిర్యాలగూడ, జూన్ 24,( సాక్ష్యం ప్రతినిధి ):** మిర్యాలగూడకు హైడ్రా ని తీసుకువచ్చి అయినా కబ్జాలపాలైతున్న చెరువులను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం చెరువుల కబ్జాలపై ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గొలుసు కట్టు చెరువులు అన్యాక్రాంతానికి గురి అవ్వటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణానికి ఆనుకొని ఉన్నటువంటి యాదగిరిపల్లి పందిర్లపల్లి చెరువు గతంలో సుమారు 750 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉ ఒడేదన్నారు.కానీ రోజురోజుకు అన్యాక్రాంతానికి గురి అవుతూ ఉనికి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన చేపట్టడంతో అధికారులు చెరువు చుట్టూ బౌండర్లు ఫిక్స్ చేసి అక్కడక్కడ సిమెంటు కంకరతో కలిపిన స్తంభాలను హద్దులు పెట్టడం జరిగిందన్నారు. దానికి ఆనుకొని ఉన్న రైతులు యాద్గార్ పల్లి,తాళ్లగడ్డ సైడులో ఆ హద్దుల గుర్తులను యంత్రాలతో తొలగించి చెరువు లోపలికి భూములను కబ్జాలు చేయటం జరిగిందన్నారు. బౌండరీ పిక్స్ చేసిన హద్దులను దగ్గర చెరువులకు ఆనుకొని ఉన్న రైతులు చెరువులోనే బోర్లు వ్యవసాయ బావులు తీసి హద్దులు పెట్టుకోవడం జరిగిందన్నారు . ఇది చెగా కజ్జాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎవరు కూడా అడిగే పరిస్థితి లేదన్నారు. హైదరాబాద్ మాదిరిగామిర్యాలగూడకు హైడ్రా తీసుకువచ్చి కబ్జాలను కట్టడి చేయాలన్నారు. గతంలో నల్లగొండ రోడ్డు ఆనుకొని ఉన్న చెరువులు,అదేవిధంగా శెట్టిపాలెం చిత్రపరక వాగు వరకు ఆనుకొని ఉండి రామచంద్ర గూడెం ఊరుకు ఆనుకొని ఉండి ఇంత విస్తీర్ణం కలిగినటువంటి చెరువు యాదగిరి పెళ్లి తాళ్లగడ్డ కట్టవైపు తప్ప చుట్టూ ఆక్రమణకు గురి అయిందని వారన్నారు. దీనిని వెలుగులోకి తీయాలంటే మిర్యాలగూడకు హైడ్రా రావాల్సిందేనని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చెరువు చుట్టూ బౌండరీలు ఫిక్స్ చేసి చెరువుల చుట్టూ రింగ్ రోడ్డు వేసి దానిని చెరువు చుట్టూ పార్కింగ్ ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గత 15 సంవత్సరాల క్రితం చెరువు చుట్టూ మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఆనాటి నుండి నేటి వరకు ఆ ఊసును అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని మర్చిపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు నియోజకవర్గం పరిధిలోని చెరువుల కబ్జాలు తొలగించి భూగర్భ జలాలు అడుగంటి పోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి ఏ. రామలింగం,  ౖరెతు సంఘం నాయకులు జిల్లా కనకయ్య, గూగుల్ యాదగిరి, కృష్ణ, వెంకటయ్య, వెన్నెల వెంకన్న, ఎస్కే షమీం, గువ్వల మట్టయ్య, టి వసంతం తదితరులు పాల్గొన్నారు.

### పేద గిరిజన కూతురు పెళ్లికి
## 50 వేల సహాయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24, (సాక్ష్యం) :** సంస్థాన్ నారాయణపురం మండలం కడీలబాయ్ తండాకు చెందిన పేద గిరిజనుడు రాజు కూతురు పెళ్లికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం రాజు తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిశారు. కూతురు పెళ్లికి సంబంధించిన పెళ్లి కార్డు ను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు ఆర్థిక పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, రాచకొండ సర్పంచ్ లక్ష్మీ సాగర్, నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి, శ్రీరాం నాయక్, కిషన్ నాయక్, మందుగుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పాఠశాలలు,
# కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

● అన్ని శాఖల సమన్వయంతోనే మత్తు పదార్థాల నియంత్రణ సాధ్యం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

● నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నేడు అవగాహన ర్యాలీ

**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో )** జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ (ఎన్‌సీఓఆర్‌డీ) సమావేశాన్ని జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణ, యువతలో అవగాహన పెంపు, విద్యాసంస్థల్లో చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు, విద్యా, సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టవచ్చని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్" కార్యక్రమంలో భాగంగా జూన్ 17 నుంచి 26 వరకు జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 22 నుంచి పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణపై పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. పోలీసు శాఖ ఒక్కటే కాకుండా అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేస్తేనే మత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లాలో చేపట్టిన చర్యల వివరాలను వెల్లడించారు. గత నెలలో రెండు కేసులు నమోదు చేసి 3.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే 2026 జనవరి నుంచి ఇప్పటివరకు మొత్తం ఆరు కేసులు నమోదు చేసి 20 మందిని అరెస్టు చేసినట్లు వివరించారు.



మెడికల్ షాపుల్లో అలవాటు కలిగించే ఔషధాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ డ్రగ్ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. మెడికల్ షాపులపై తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు యజమానులు, ఔషధ సరఫరాదారులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నట్లు అనుమానాస్పదంగా కనిపించే విద్యార్థులు, యువతను గుర్తించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ సరఫరా, విక్రయాలపై కఠిన నిఘా ఉంచి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

**నేడు నషా ముక్త్ భారత్ అవగాహన ర్యాలీ:**
మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గురువారం (జూన్ 25) ఉదయం 9.30 గంటలకు జిల్లా స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను పాల్గొనించి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వంద శాతం గ్రౌండింగ్ సాధించాలి

● ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశం

**మహబూబ్‌నగర్, జూన్ 24 ( సాక్ష్యం బ్యూరో )** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద చేపడుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వంద శాతం గ్రౌండింగ్ సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేలా ప్రోత్సహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లభ్యత, బిల్లుల చెల్లింపులు, ప్రభుత్వ సహాయం వంటి అంశాలపై లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు నమ్మకమైన అధికారులుగా వ్యవహరించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారులకు సంబంధించి 90 రోజుల వరకు ఉపాధి హామీ మస్టర్ రోల్స్‌ను ఈ నెలాఖరులోగా అప్డేట్ చేసి, వారికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనిపక్షంలో నిధులు ల్యాప్స్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. హరితహారం, మొక్కల పెంపకం కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాలు, గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించి ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని డీఆర్‌డీఓ అధికారులకు సూచించారు. కొత్తగా నిర్మించిన పాఠశాల భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థల పరిసరాల్లో మొక్కలు నాటి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, చాలా గ్రామాల్లో రహదారుల పక్కన చెత్తను వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్ల పక్కన చెత్త వేయకుండా, గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుల్లోనే చెత్తను పారవేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందజేస్తోందని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న గ్రామ సంఘ భవనాలు (వీవో భవనాలు), మండల సమాఖ్య భవనాలు, ధాన్య నిల్వ గోదాముల నిర్మాణాల పురోగతిని కూడా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ మరియు ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ నవీన్, డీఆర్ఓ నిర్మలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# స్టేషనరీ షాపుల్లా.. ప్రైవేట్ స్కూళ్లు..!

● గుదిబండలా మారిన ప్రైవేటు చదువులు

● జోరుగా వ్యాపారం కన్నెత్తి చూడని అధికారులు..

● తమ వద్దే పుస్తకాలు, యూనిఫాంలు కొనాలంటూ తల్లిదండ్రులకు యాజమాన్యాల హుకుం


● అధికారుల కళ్ళు కప్పేందుకు కొన్ని పాఠశాలల్లో యాప్‌ల వినియోగం


**మిర్యాలగూడ, జూన్ 24,(సాక్ష్యం ప్రతినిధి):** ప్రభుత్వం సకల సౌకర్యాలతో కార్పోరేట్ స్థాయి విద్యనందిస్తున్నప్పటికీ... నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లో దొరుకుతుందని అప్పులు చేసి చదివిస్తున్న ప్రజల అవసరాన్ని అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని... విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలు కాస్త... వ్యాపార సంస్థలుగా మారిపోతున్నాయి... దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా... పాఠశాలను స్టేషన్ షాప్ గా మార్చి పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్, టై బెల్టులంటూ అవసరానికి మించి ఒక్కో విద్యార్థి తల్లిదండ్రుల నుండి వేలకు వేలు వసూళ్లు చేస్తున్నారు... కట్టడి చేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారంటూ... విద్యార్థుల కుటుంబ సభ్యులతో పాటు, విద్యార్థి సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దోపిడీకి ప్రభుత్వం ప్రత్యేక చర్యలతో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ముక్తకంఠంతో ప్రజల కోరుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేలకు పైగా ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయని సమాచారం. ప్రైవేట్ పాఠశాలల్లో ఇలాంటి విక్రయాలు జరుపకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్ అంటూ ఎల్కేజీ చదివే చిన్నారితో అవసరానికి మించి పది నుంచి 20 వరకు పుస్తకాలను అంటగడుతున్నారు. రేటు కూడా బహిరంగ మార్కెట్లో కంటే రెండింతలు ఎక్కువగా అవుతున్నారని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. ఎల్కేజీ విద్యార్థి కే సుమారు 20 వేల వరకు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల దందా పుస్తకాల విక్రయాల వరకే ఆగకుండా స్కూల్ యూనిఫామ్స్, షూలు, టైలు,బెల్టులు, బ్యాడ్జీలు అంటూ ప్రతి దానిని కమర్షియల్ గానే ఆలోచించి విక్రయాలు మొదలెట్టేశాయి. ప్రతి స్కూల్లో రెగ్యులర్ యూనిఫామ్ తో పాటు వీకెండ్స్ లో వేసుకునే మరో యూనిఫామ్ కూడా తమ వద్ద కొనుగోలు చేసేలా హుకుం జారీ చేస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొన్ని పాఠశాలలు వేసవి సెలవుల్లో ఏకంగా టైలర్స్ ను ఏర్పాటు చేసి పాఠశాలను గార్మెంట్ గా యూనిఫామ్స్ కుట్టిస్తున్నారని సమాచారం కాగా, మరికొన్ని పాఠశాలలు పేరు మోసిన టైలర్ షాపులతో కమిషన్ బేసిక్ లో టై అఫ్ అయ్యి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. యాప్ వినియోగం :- పాఠశాలలో జరుగుతున్న అక్రమ విక్రయాల పట్ల విద్యార్థి సంఘాలు రోజు ఆందోళనలు చేస్తుండటంతో తనిఖీలలో పుస్తకాలు యూనిఫామ్స్ తదితర సామాగ్రి పట్టుబడకుండా స్కూల్ కు దూరంగా వేరే ఇళ్లలో ఉంచి రసూదలిచ్చి కొన్ని పాఠశాలలు విక్రయాలు చేయిస్తుండగా మరికొన్ని పాఠశాలలు ఏకంగా యాప్ తయారుచేసి విద్యార్థుల తల్లిదండ్రులతో యాప్ ను డౌన్లోడ్ చేయించి అవసరమైన సామాగ్రి యాప్ లో ఆర్డర్ చేసేలా పకడ్బందీగా విక్రయాలు కొనసాగిస్తున్నాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కన్నెత్తి చూడని అధికారులు :- ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇదే చగా అక్రమ వ్యాపారం జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. మామూళ్ల మత్తులో ప్రైవేట్ పాఠశాలల అక్రమ దందాకు పరోక్షంగా విద్యాశాఖ అధికారులు చేయూతనందిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని విద్యార్థి సంఘాలు అమ్మకాల జరుగుతున్న తీరుపై ఫిర్యాదులు చేసినప్పటికీ తాము తనిఖీలకు వస్తున్న విషయం ముందస్తుగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కు అందించి తనిఖీలలో పట్టు పడకుండా అధికారులే సహకరిస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. పుట్టగొడుగుల్లా ప్రవేట్ పాఠశాలలు :- విద్యార్థుల ఫీజులతోనే కాకుండా అన్ని రకాల వ్యాపారాలతో దండిగా డబ్బులు వస్తుండడంతో ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి... కొన్నిటికి అనుమతులు లేకపోయినా అధికారుల అండ దండలతో రకరకాల పేర్లతో పాఠశాలలు ప్రారంభించి, లక్షలు దండుకొని విద్యా సంవత్సరం మధ్యలో కొందరు చేతులెత్తేసి విద్యార్థుల భవితవ్యం అంధకారంగా మారుస్తున్న సంఘటనలు గతంలో అనేక చోట్ల వెలుగు చూశాయి. అయినప్పటికీ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రైవేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజుల దోపిడీ తోపాటు స్టేషనరీ సామాగ్రి బట్టల పేరుతో కూడా ప్రజల జేబులు కొల్లగొడుతున్నారని ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఈ అక్రమ తంతును కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.









# సరికొత్త చరిత్ర సృష్టించిన రొనాల్డో

**ఫుట్‌బాల్ క్రీడలో రికార్డుల రారాజు, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో మరో అరుదైన మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. 'ఫీఫా వరల్డ్ కప్ 2026' టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఉజ్బెకిస్థాన్‌తో జరిగిన గ్రూప్-కె లీగ్ మ్యాచ్‌లో రొనాల్డో అదరగొట్టాడు. ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించడం ద్వారా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వయసులో ఒకే మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో సరికొత్త ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వయసు కేవలం అంకె మాత్రమేనని, తనలోని సత్తా ఇంకా తగ్గలేదని ఈ ప్రదర్శనతో ఆయన మరోసారి నిరూపించాడు. అంతేకాకుండా, 40 ఏళ్ల మైలురాయిని దాటిన తర్వాత ఒక ఫీఫా ప్రపంచకప్ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఆటగాడిగా కూడా రొనాల్డో నిలిచాడు. జూన్ 23, 2026 నాటికి రొనాల్డో వయసు 41 సంవత్సరాల 138 రోజులు.**

హ్యూస్టన్‌లోని ఎన్‌ఆర్‌జీ స్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగిన ఈ పోరులో పోర్చుగల్ తరఫున బరిలోకి దిగిన రొనాల్డో ఆట ప్రారంభమైన 6వ నిమిషంలోనే మొదటి గోల్ చేసి జట్టు ఖాతా తెరిచాడు. ఆ తర్వాత మ్యాచ్‌పై పట్టు బిగిస్తూ 39వ నిమిషంలో వ్యక్తిగత రెండో గోల్ సాధించి జట్టుకు స్పష్టమైన ఆధిక్యాన్ని అందించాడు. ఈ క్రమంలోనే ఆరు వేర్వేరు ఫీఫా ప్రపంచకప్ ఎడిషన్లలో (2006, 2010, 2014, 2018, 2022, 2026) గోల్స్ చేసిన ప్రపంచంలోని ఏకైక ఆటగాడిగా తన పాత రికార్డును తానే తిరిగి రాసుకున్నాడు. రొనాల్డో కంటే కేవలం ఒక్క రోజు ముందు, అంటే జూన్ 22న అర్జెంటీనా స్టార్ ఆటగాడు లయనల్ మెస్సీ ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఆస్ట్రియాతో జరిగిన గ్రూప్-జె మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన ఆటతీరుతో రెండు గోల్స్ చేశాడు. ఆ సమయంలో మెస్సీ వయసు 38 సంవత్సరాల 363 రోజులు. అయితే, మెస్సీ సృష్టించిన ఈ సరికొత్త రికార్డు ఆనందం కనీసం 24 గంటలు కూడా గడవక ముందే, రొనాల్డో 41 ఏళ్ల వయసులో ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ బాది మెస్సీ రికార్డును తిరగరాశాడు. అలాగే, ఉజ్బెకిస్థాన్‌పై చేసిన ఈ రెండు గోల్స్ ద్వారా రొనాల్డో తన దేశం తరఫున మరో ఆల్‌టైమ్ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ఆయన అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రొనాల్డో ఇప్పటివరకు ఆడిన 24 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో మొత్తం 10 గోల్స్ సాధించాడు. అంతకుముందు పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం యుసేబియో 1966 ప్రపంచకప్ ఒకే ఎడిషన్‌లో 9 గోల్స్ చేసి దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగాడు. తాజా మ్యాచ్‌తో రొనాల్డో ఆ రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు మరో గోల్ చేసే అవకాశాలు వచ్చినప్పటికీ దురదృష్టవశాత్తు అది సాధ్యపడలేదు. ఒకవేళ ఆయన మూడో గోల్ కూడా చేసి ఉంటే, ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక వయసులో 'హ్యాట్రిక్' (ఒకే మ్యాచ్‌లో మూడు గోల్స్) చేసిన ఆటగాడిగా కూడా ప్రపంచ రికార్డు సృష్టించేవాడు. కానీ ఆ రికార్డు మాత్రం ప్రస్తుతం లయనల్ మెస్సీ పేరిటే భద్రంగా ఉంది. ఈ 2026 వరల్డ్ కప్‌లోనే జూన్ 16న అల్జీరియాతో జరిగిన మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన హ్యాట్రిక్ సాధించాడు. ఆ సమయంలో మెస్సీ వయసు 38 సంవత్సరాల 357 రోజులు. ఈ టోర్నమెంట్‌లో పోర్చుగల్ జట్టు ఊహించిన విధంగానే విశ్వరూపం ప్రదర్శించింది. ఉజ్బెకిస్తాన్‌ను 5-0 గోల్స్ తేడాతో ఓడించింది. తమ మొదటి మ్యాచ్‌లో డీఆర్ కాంగోతో 1-1తో డ్రా చేసుకుని నిరాశపరిచిన పోర్చుగల్, ఈ మ్యాచ్‌లో మాత్రం ఆది నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ భారీ విజయం వల్ల పోర్చుగల్ గ్రూప్ దశలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడమే కాకుండా రన్ రేట్‌ను భారీగా పెంచుకుంది.

మ్యాచ్ ప్రారంభమైన 6వ నిమిషంలోనే పోర్చుగల్ ఖాతా తెరిచింది. జోయావో కాన్సెలో అందించిన లో-క్రాస్ పాస్‌ను రొనాల్డో ఏమాత్రం తప్పు చేయకుండా గోల్‌గా మలిచి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత 17వ నిమిషంలో నూనో మెండిస్ ఒక అద్భుతమైన ఫ్రీ-కిక్‌ను నేరుగా టాప్ కార్నర్‌లోకి పంపి పోర్చుగల్ ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. 39వ నిమిషంలో బ్రూనో ఫెర్నాండెజ్ ఇచ్చిన పాస్‌ను అందుకున్న కెప్టెన్ రొనాల్డో, ఉజ్బెకిస్తాన్ డిఫెన్స్‌ను ఛేధిస్తూ కీపర్ నెమటోవ్‌ను దాటించి తన వ్యక్తిగత రెండో గోల్ కొట్టాడు. దీంతో మొదటి సగం ముగిసే సమయానికే పోర్చుగల్ 3-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది.

## ఇంగ్లండ్‌తో సిరీస్ కు సూర్యవంశీకి నో ఛాన్స్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరం తొలి మ్యాచ్ ఆడేందుకు టీమిండియా సిద్ధమైంది. రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా శుక్రవారం తొలి మ్యాచ్ ఆడనుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా మంగళవారమే ఐర్లాండ్ ఫ్లైట్ ఎక్కింది. ఈ సిరీస్‌తో టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2027 రోడ్ మ్యాప్ మొదలవ్వనుంది. టీ20 ప్రపంచకప్ 2026 గెలిపించిన సూర్యకుమార్ యాదవ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరం కాగా.. ఐపీఎల్ స్టార్లకు అవకాశం దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాలకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు సూర్యన్ష్ షెడ్గేలు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌తోనే అతను అరంగేట్రం చేస్తాడని అంతా అనుకుంటున్నారు. కానీ టీమిండియా వికెట్ కీపర్ సబా కరీమ్ మాత్రం వైభవ్ సూర్యవంశీ అవసరం ఇప్పుడే టీమిండియాకు లేదని అభిప్రాయపడ్డాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ..ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడే తుది జట్టును ప్రకటించిన సబా కరీమ్.. వైభవ్ సూర్యవంశీని విస్మరించాడు. ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులుగా ఉన్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లనే ఓపెనర్లుగా కొనసాగించాడు. ఇషాన్ కిషన్‌ను నెంబర్ 3లోకి తీసుకున్న సబా కరీమ్.. నాలుగో స్థానంలో నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఐదో స్థానంలో తీసుకోగా.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్‌ను ఎంచుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌లను పేసర్లుగా ఎంచుకున్న సబా కరీమ్.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా శివమ్ దూబేకు అవకాశం కల్పించాడు. వైభవ్ సూర్యవంశీని సబా కరీం విస్మరించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది.






# భారత బ్యాటింగ్ ఆర్డర్ లో మార్పులు

ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ 2026 లో సౌతాఫ్రికా చేతిలో ఇండియా 6 వికెట్ల తేడాతో ఓడిపోవడంపై అటు అభిమానులు, ఇటు మాజీ క్రికెటర్లు కూడా నిరాశకు లోనయ్యారు. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన ఈ మ్యాచ్ లో ఇండియా ఓటమి పాలవ్వడం తీవ్ర నిరాశ కలిగించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ ఈ మ్యాచ్ లో గెలిచి ఉంటే ఇండియా పాయింట్స్ టేబుల్ లో టాప్ పొజిషన్ కు వెళ్లేదని, కానీ ఇప్పుడు సెమీఫైనల్స్ చేరాలంటే బలమైన ఆస్ట్రేలియాను కచ్చితంగా ఓడించాల్సిన సిట్యుయేషన్ వచ్చింది. ఈ క్రమంలోనే టీమ్ బ్యాటింగ్ ఆర్డర్ లో మార్పులు చేయాలని, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను నంబర్ ఫోర్ పొజిషన్ కు ప్రమోట్ చేస్తే బాగుంటుందని డిమాండ్లు వినిపిస్తున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ లాంటి సీనియర్ బ్యాటర్ నంబర్ ఫైవ్ లాంటి లేట్ పొజిషన్ లో రావడం కరెక్ట్ కాదని నిపుణులు పేర్కొంటున్నారు. "హర్మన్‌ప్రీత్ నంబర్ ఫోర్ లో వస్తే, జెమిమా రోడ్రిగ్స్ నంబర్ ఫైవ్ లో బ్యాటింగ్ చేయాలి. జెమిమా గతంలో నంబర్ ఫైవ్ పొజిషన్ లో చాలా రన్స్ స్కోర్ చేసింది. ఆమె ఐదో స్థానంలో క్రీజులోకి వచ్చేసరికి పిచ్ పై స్పిన్నర్లు బౌలింగ్ చేసే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. స్పిన్ ను ఎదుర్కోవడం జెమిమా మెయిన్ స్ట్రెంత్. స్పిన్నర్లపై తను క్రీజును వాడుకుంటూ అద్భుతమైన స్కూప్స్, స్వీప్ షాట్స్ ఆడగలదు. దీనివల్ల జెమిమాకు మంచి కాన్ఫిడెన్స్ రావడంతో పాటు ఫామ్ అందుకోవడానికి, టీమ్ మొమెంటంను పెంచడానికి హెల్ప్ అవుతుంది" అని దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వ్యాఖ్యానించింది. సౌతాఫ్రికా మ్యాచ్ లో ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి బౌలింగ్ పర్ఫార్మెన్స్ ను మిథాలీ రాజ్ స్పెషల్ గా అప్రిషియేట్ చేసింది. ప్రొటీస్ టీమ్ 159 రన్స్ ఛేజింగ్‌లో ఉన్నప్పుడు శ్రీ చరణి ఒకే ఓవర్ లో రెండు వికెట్లు తీసి సౌతాఫ్రికాను 25/2 కి కట్టడి చేసి, ఇండియాను మ్యాచ్ లోకి తెచ్చింది. "శ్రీ చరణి చాలా క్విక్ లెర్నర్ . ఆమె ఇంగ్లీష్ కండిషన్స్ లోనే డెబ్యూ చేయడంతో ఇక్కడి వాతావరణంపై మంచి గ్రిప్ ఉంది. పిచ్ నుంచి పెద్దగా టర్న్ దక్కకపోయినా వికెట్లను టార్గెట్ చేస్తూ కన్సిస్టెంట్‌గా బౌలింగ్ చేసింది. పేస్, లెంగ్త్‌లలో వేరియేషన్స్ చూపిస్తూ తనకు కావాల్సిన ఫీల్డింగ్ సెట్ చేసుకుంది. సెండ్ స్పెల్ లోనూ అవుట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్ మెయింటైన్ చేస్తూ ప్రొటీస్ బ్యాటర్లకు అస్సలు ఛాన్స్ ఇవ్వలేదు" అని మిథాలీ పేర్కొంది. ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేసి 158 రన్స్ సాలిడ్ స్కోర్ చేసినప్పటికీ, ఫీల్డింగ్ లో జరిగిన పొరపాట్లు శాపంగా మారాయి. సౌతాఫ్రికా స్టార్ మరిజానే కాప్ రెండు డ్రాప్ క్యాచెస్ లక్కీ లైఫ్‌లైన్స్ ను యూజ్ చేసుకుని కేవలం 45 బంతుల్లోనే 81 రన్స్ తో అజేయంగా నిలిచి మ్యాచ్ ను లాస్ట్ ఓవర్ లో ముగించింది. ఈ ఓటమితో ఇండియా క్వాలిఫికేషన్ ఛాన్సెస్ కాస్త కాంప్లికేట్ అయ్యాయి. ప్రెజెంట్ ఇండియా గ్రూప్ స్టేజ్ లో తమ మిగిలిన రెండు మ్యాచుల్లో బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా జట్లను కచ్చితంగా ఓడించాల్సి ఉంటుంది.




## కోహ్లీని వెనక్కినెట్టిన శుభ్‌మన్ గిల్..

ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాప్ లేపాడు. అఫ్గానిస్థాన్‌తో ఇటీవల ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన గిల్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకును అందుకున్నాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు వన్డేల్లో శుభ్‌మన్ గిల్ 84, 154 పరుగులతో రాణించిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కంటే అతనికి కేవలం 24 రేటింగ్ పాయింట్స్ ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్.. విరాట్ కోహ్లీని వెనక్కినెట్టాడు. తొడకండరాల గాయంతో అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో స్థానానికి పడిపోగా.. రోహిత్ శర్మ నాలుగో స్థానంలోనే కొనసాగుతున్నాడు. టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ ఏకంగా 21 స్థానాలు దూసుకొచ్చి 43వ ర్యాంకు సాధించగా, శ్రేయస్ అయ్యర్ 14వ స్థానంలో నిలిచాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు దిగజారి 11వ స్థానానికి పరిమితమయ్యాడు. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 16 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ స్థానాన్ని అందుకోగా.. ప్రసిద్ధ్ కృష్ణ ఏకంగా 34 స్థానాలు ఎగబాకి 58వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో నిలిచాడు. మరోవైపు టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ నెంబర్ 1 బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానం కోల్పోయి రెండో స్థానంలో నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో జో రూట్ 14వేల పరుగుల మైలురాయి అందుకున్న సంగతి తెలిసిందే. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఫీట్ సాధించిన ఏకైక బ్యాటర్‌గా జోరూట్ నిలిచాడు. మరోవైపు టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో 11 వికెట్లతో చెలరేగి కివీస్ 253 పరుగుల భారీ విజయం సాధించడంలో మ్యాట్ హెన్రీ కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో హెన్రీ టెస్టుల్లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. కివీస్ క్రికెట్ చరిత్రలో జాక్ కౌవీ, రిచర్డ్ హాడ్లీల తర్వాత 36 ఏళ్లకు టెస్టుల్లో నంబర్ వన్ ర్యాంకు సాధించిన మూడో ఫాస్ట్ బౌలర్‌గా 34 ఏళ్ల మ్యాట్ హెన్రీ రికార్డు సాధించాడు.

# వైభవ్ యూకేలో అరంగేట్రం చేస్తే అది చరిత్రే

### భారత్, ఐర్లాండ్ మాజీ ఆటగాడు నరసింహారావు

టీమ్ఇండియా యువ జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లింది. జూన్ 26న బెల్ఫాస్ట్‌లో జరగనున్న మొదటి టీ20 మ్యాచ్ ద్వారానే వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయనున్నారు. ఈ మ్యాచ్‌లో క్రీజులోకి దిగితే అది చరిత్రే అవుతుందని, ఈ వండర్ కిడ్ అరంగేట్రం కోసం యూరోప్ క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మాజీ క్రికెటర్ ఎంవీ నరసింహారావు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ కుర్రాడికి ఉన్న క్రేజ్ గురించి ఆయన చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. కేవలం మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వైభవ్ బ్యాటింగ్ చూడటానికి జనాలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. ఎంవీ నరసింహారావుకు భారత్, ఐర్లాండ్ రెండు దేశాల తరఫున ఆడిన అరుదైన రికార్డు ఉంది. మన దేశానికి నాలుగు టెస్టులు ఆడిన ఆయన 1986-87లో హైదరాబాద్‌కు రంజీ ట్రోఫీ అందించారు. ఆ తర్వాత 1990లలో ఐర్లాండ్ జాతీయ జట్టుకు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత కోచ్‌గా మారి ఐర్లాండ్‌లో ఇయాన్ మోర్గాన్ లాంటి వారికి శిక్షణ ఇచ్చారు. హైదరాబాద్‌లో తొలి అకాడమీ పెట్టి వీవీఎస్ లక్ష్మణ్ మిథాలీ రాజ్ తిలక్ వర్మలకు కోచింగ్ ఇచ్చారు. ఇలా మూడున్నర దశాబ్దాల సేవలకు గాను బ్రిటీష్ ప్రభుత్వం నుంచి ఎంబీఈ పురస్కారం అందుకున్న తొలి భారతీయ టెస్ట్ క్రికెటర్‌గా నిలిచారు. అందుకే రెండు దేశాలతో అనుబంధం ఉన్న ఆయన మాటలకు ఇప్పుడు ప్రాధాన్యం ఏర్పడింది. ఐర్లాండ్‌లోని బెల్ఫాస్ట్ స్టేడియంలో కేవలం ఏడు వేల సీట్లు మాత్రమే ఉన్నాయి. కానీ వైభవ్ ఆటను డైరెక్ట్‌గా చూసేందుకు పారిస్ లాంటి ఇతర దేశాల నుంచి కూడా



అభిమానులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారని నరసింహారావు చెప్పారు. ఈ మ్యాచ్ కోసం టికెట్లకు మంచి డిమాండ్ ఏర్పడిందని నిర్వాహకులు కూడా సీట్లు పెంచే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. ఈ పదిహేనేళ్ల వయసులో అతను అరంగేట్రం చేస్తే అది కచ్చితంగా ఒక రికార్డ్ అవుతుందని ఆయన ప్రశంసించారు. గడిచిన పది రోజులుగా ఐర్లాండ్ అంతటా వైభవ్ పేరు గట్టిగా మారుమోగుతోందని ఈ కుర్రాడి ఆటను కళ్లారా చూసేందుకు జనాలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని ఆయన వివరించారు. ఐపీఎల్‌లో వైభవ్ సిక్సర్ల మోతను టీవీల్లో చాలా స్పష్టంగా చూశానని చెప్పిన నరసింహారావు ఐర్లాండ్ పిచ్‌లపై ఈ కుర్రాడు తనదైన స్టైల్‌లో రెచ్చిపోవడం ఖాయం అని జోస్యం చెప్పారు. అక్కడి వికెట్లు కాస్త స్లోగా ఉంటాయని పేస్ బౌలర్లు కూడా పెద్దగా లేకపోవడం వైభవ్‌కు బాగా కలిసి వస్తుందని ఆయన గుర్తుచేశారు. అక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసుకునే ఛాన్స్ ఉందన్నారు. అయితే ఇంగ్లాండ్ టూర్‌లో మాత్రం అసలైన సవాల్ ఎదురవుతుందని అక్కడి వాతావరణం పిచ్ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతాయని హెచ్చరించారు. బంతి గాల్లో ఎక్కువగా స్వింగ్ అవుతుంది కాబట్టి అక్కడ కొంచెం జాగ్రత్తగా ఆడితే ఈ కుర్రాడికి తిరుగుండదని ఆయన సూచించారు. ఈ కుర్రాడి బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే తనకు వెస్టిండీస్ లెజెండ్ గ్యారీ సోబర్స్ గుర్తొస్తున్నాడని నరసింహారావు ప్రశంసల వర్షం కురిపించారు. బ్యాట్ పట్టుకునే విధానం బంతిని అంచనా వేసే తీరు అచ్చం సోబర్స్ లాగానే ఉన్నాయని కితాబిచ్చారు. దేవుడు ఇచ్చిన ఇంత మంచి టాలెంట్‌ను కాపాడుకోవాలంటే సచిన్ టెండూల్కర్ లాగా ఎప్పుడూ సింపుల్‌గా ఉండాలని సలహా ఇచ్చారు. ఫిట్‌నెస్ విషయంలో క్రమశిక్షణతో ఉంటూ ఎంత క్రేజ్ వచ్చినా నేల మీదే ఉంటే భవిష్యత్తులో సూపర్ స్టార్ అవ్వడం పక్కా అని అన్నారు.

## హార్దిక్ పాండ్యాపై కన్నేసిన ఫ్రాంచైజీలు!

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆ జట్టును వీడటం దాదాపు ఖాయమైంది. హార్దిక్‌ను వదులుకునేందుకు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ కూడా సిద్ధంగా ఉంది. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే హార్దిక్ పాండ్యా తన నిర్ణయాన్ని ఫ్రాంచైజీకి తెలియజేసినట్లు వార్తలు వచ్చాయి. సీనియర్ ఆటగాళ్ల నుంచి సహకారం లేకపోవడం, వరుస పరాజయాలతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన హార్దిక్ పాండ్యా.. జట్టులో కొనసాగడం తన వల్ల కాదని చెప్పాడని పీటీఐ పేర్కొంది. అయితే ట్రేడింగ్ విండో ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో పాటు రాజస్థాన్ రాయల్స్(ఆర్ఆర్) ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్.. ముంబై ఇండియన్స్‌తో సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు కూడా వచ్చాయి. వీలైతే క్యాష్ డీల్ లేదా స్వాప్ డీల్ ద్వారా హార్దిక్




పాండ్యాను తీసుకునేందుకు రాజస్థాన్ రాయల్స్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా కోసం యశస్వి జైస్వాల్‌ను ఇచ్చేందుకు కూడా రాజస్థాన్ రాయల్స్ రెడీ అయినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ కూడా యశస్వి జైస్వాల్‌ను తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా జట్టులోకి వస్తే రాజస్థాన్ రాయల్స్ అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ కూడా హార్దిక్ పాండ్యా కోసం పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. క్యాష్ డీల్‌తో పాటు ప్లేయర్ స్వాప్ డీల్‌కు కూడా ఓకే చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే ముంబై ఇండియన్స్‌తో కేకేఆర్ సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. అజింక్యా రహానేతో పాటు రింకూ సింగ్‌ను వదులుకునేందుకు కూడా కోల్‌కతా నైట్‌రైడర్స్ సిద్ధమైనట్లు పీటీఐ పేర్కొంది. కోల్‌కతా జట్టులోకి వెళ్లినా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ దక్కనుంది. ఒకవేళ మినీ వేలంలోకి వచ్చిన హార్దిక్ పాండ్యా భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలోనే ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. గతంలో గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ క్యాష్ డీల్ ద్వారా కొనుగోలు చేసింది. కానీ అతని సారథ్యంలో ముంబై ఘోర పరాజయాలను చవిచూసింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరినా.. ఐపీఎల్ 2024, 2026 సీజన్‌లో దారుణంగా విఫలమైంది.




# 'ధర్మన్' స్టైలిష్, పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

### ఘనంగా జరిగిన సినిమా ప్రారంభోత్సవం

సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త చిత్రం 'ధర్మన్' షూటింగ్‌ను రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (RKFI) ఈ రోజు ప్రారంభించింది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ రోజు ఆవిష్కరించారు. ఇటీవలి కాలంలో భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. 'ది డెడ్లీ డాక్టర్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో చాలా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆపరేషన్ థియేటర్‌లో నిలబడి ఉన్న రజనీకాంత్, ఆపరేషన్ డ్రెస్‌తో పాటు డార్క్ గ్లాసెస్ ధరించి కనిపించారు. చేతిలో రక్తపు మరకలు ఉన్న స్కాల్పెల్ పట్టుకుని చిరునవ్వుతో కనిపిస్తున్న ఆయన లుక్ ఎంతో ఆసక్తికరంగా ఉంది. ప్రపంచ చలనచిత్ర చరిత్రలో కమల్ హాసన్, సూపర్ స్టార్ రజనీకాంత్ మధ్య ఉన్నంత స్నేహబంధం చాలా అరుదు. భారతీయ చలనచిత్ర రంగంలో ఐదు దశాబ్దాలకు పైగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ఈ ఇద్దరు దిగ్గజాలు, 'ధర్మన్' చిత్రం ద్వారా నిర్మాత-నటుడిగా మొదటిసారిగా కలిసి పనిచేస్తున్నారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కమల్ హాసన్,ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్న ఈ చిత్రం, RKFI నిర్మాణంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించే మొదటి సినిమా కావడం విశేషం. ఇది భారతీయ చలనచిత్ర రంగంలోని అత్యంత ప్రముఖ స్టూడియోలలో ఒకటైన RKFI 46 ఏళ్ల ప్రయాణంలో ఒక గర్వించదగ్గ ఘట్టం. భారతీయ చలనచిత్ర రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుని, అత్యంత ఆసక్తికరమైన యువ దర్శకులలో ఒకరిగా పేరు తెచ్చుకున్న అశ్వత్ మారిముత్తు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు, దక్షిణాది చిత్రసీమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటి సిమ్రాన్, తమిళ, తెలుగు, హిందీ చిత్రాలలో తన అద్భుత నటనతో గుర్తింపు పొందిన రాశీ ఖన్నా ఈ చిత్రంలో నటిస్తున్నారు

## గగన్ బాబు పుట్టిన రోజు సందర్భంగా 'జంగా' నుంచి స్పెషల్ పోస్టర్ విడుదల

ఆర్‌కె ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ మీద శ్రీమతి వనిత కిలారీ సమర్పణలో రమ్య కిలారి, జయచంద్ర నాయుడు కిలారీ నిర్మిస్తున్న చిత్రం 'జంగా'. త్రిగుణ్, వరలక్ష్మి శరత్ కుమార్, గగన్ బాబు ప్రధాన పాత్రల్లో రాబోతోన్న ఈ మూవీకి కెవిన్ గడ్డం కథ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. త్రిగుణ్ పుట్టిన రోజు సందర్భంగా రీసెంట్‌గా వదిలిన మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా గగన్ బాబు బర్త్ డే సందర్భంగా స్పెషల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రివీల్ చేశారు. ఈ చిత్రంలో గగన్ బాబు పోలీస్ ఆఫీసర్‌గా పవరు ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. సీఐ రోహిత్‌గా గగన్ బాబు 'జంగా'లో అందరినీ అలరించబోతోన్నారు. సీరియల్ లుక్‌తో కనిపిస్తున్న గగన్ బాబు.. ఈ సినిమాలో ఇంటెన్స్ రోల్‌ను పోషిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ చివరి దశలో ఉంది. మున్ముందు మరిన్ని అప్డేట్‌లతో అందరినీ మెప్పించనున్నారు. ఈ సినిమాకి కృష్ణ సౌరభ్ సంగీతాన్ని అందిస్తుండగా.. వెంకట్ సి. దిలీప్ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ప్రసాద్ వర్మ, ప్రేమ్ రాజ్ మాటలు రాయగా.. కాసర్ల శ్యాం, పూర్ణాచారి, కళ్యాణ్ చక్రవర్తి పాటల్ని రాస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.



## సినిమా చూస్తున్నప్పుడు మాకు చరణ్ కనిపించలేదు

### పెద్ది మెగా బ్లాక్‌బస్టర్ ఈవెంట్ లో మెగాస్టార్ చిరంజీవి

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్లతో సంచలన విజయాన్ని సాధించింది. 2026 సౌత్ ఇండియా నంబర్ వన్ గ్రాసర్ గా నిలిచింది అన్ని ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో విజయవంతంగా ప్రదర్శితమౌతోంది. ఈ సందర్భంగా మేకర్స్ పెద్ది మెగా బ్లాక్‌బస్టర్ ఈవెంట్ ని నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

ఈ వేడుకలో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, టీమ్ సభ్యులకు మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ చేతుల మీదుగా షీల్డ్స్ బహుకరించారు.



# VB ఎంటర్‌టైన్‌మెంట్స్ డిజిటల్ మీడియా అవార్డ్స్ 2026 ప్రదానోత్సవం

### ఇండస్ట్రీ హిట్ శివ కుమార్ బోయిదాపుకు అరుదైన గౌరవం

ప్రస్తుత డిజిటల్ యుగంలో సమాచార వ్యవస్థ పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు వార్తల కోసం దినపత్రికలు, టెలివిజన్లపై ఆధారపడిన ప్రజలు, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ల ద్వారా క్షణాల్లో కంటెంట్‌ను పొందుతున్నారు. సినిమా, ఓటీటీ అప్‌డేట్లతో పాటు యూట్యూబ్,




ఇన్‌స్టాగ్రామ్, వెబ్‌సైట్లు నేడు వినోద రంగాన్ని శాసిస్తున్నాయి. ఈ అద్భుతమైన డిజిటల్ విప్లవం వెనుక ఎందరో కంటెంట్ క్రియేటర్లు, జర్నలిస్టులు, ఎడిటర్ల నిరంతర కృషి దాగి ఉంది. వారి ప్రతిభను, అంకిత భావాన్ని గుర్తించి గౌరవించేందుకు VB ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మక "డిజిటల్ మీడియా అవార్డ్స్ 2026" ప్రధానోత్సవాన్ని జూన్ 24న ఘనంగా నిర్వహించింది. శివ కుమార్ బోయిదాపుకు 'బెస్ట్ వెబ్‌సైట్ ఎడిటర్ అవార్డ్' ఈ 2026 అవార్డుల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన "బెస్ట్ వెబ్‌సైట్ ఎడిటర్ అవార్డ్" (Best Website Editor Award) ప్రముఖ సినీ పోర్టల్ 'ఇండస్ట్రీ హిట్' అధినేత శివ కుమార్ బోయిదాపు (Shiva Kumar Boidapu) గారిని వరించింది. తెలుగు డిజిటల్ జర్నలిజంలో తనదైన ముద్ర వేసిన శివ కుమార్ గారు, కేవలం వేగంగా వార్తలను అందించడమే కాకుండా, వాటి వెనుక ఉన్న యదార్థాలను విశ్లేషణాత్మకంగా పాఠకులకు చేరవేయడంలో దిట్ట. సినిమా కంటెంట్ అయినా, సామాజిక అంశాలైనా ఆయన కథనాల్లో నిజాయితీ స్పష్టంగా కనిపిస్తుంది. వెబ్‌సైట్ ప్రెజెంటేషన్, ఆకర్షణీయమైన హెడ్డింగ్స్, కంటెంట్ స్ట్రక్చర్, మరియు SEO (సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్) నిర్వహణలో శివ కుమార్ గారు సరికొత్త ప్రమాణాలను నెలకొల్పారు. సంచలనం కోసం చేసే 'క్లిక్‌బైట్' వార్తలకు దూరంగా ఉంటూ, క్వాలిటీ జర్నలిజానికే ఆయన ప్రాధాన్యతనిచ్చారు. యువ జర్నలిస్టులకు డిజిటల్ మీడియా ఎథిక్స్ పై అవగాహన కల్పిస్తూ ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ, VB ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో సీనియర్ నిర్మాత అంబికా కృష్ణ గారు, MAA వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి గారి చేతుల మీదుగా శివ కుమార్ కు 'బెస్ట్ వెబ్సైట్ ఎడిటర్ అవార్డ్ ను ఇచ్చి సత్కరించారు. నిజానికి డిజిటల్ మీడియా అంటే కేవలం కొన్ని సెకన్ల రీల్స్ లేదా వైరల్ కంటెంట్ మాత్రమే కాదు. దాని వెనుక రోజుల తరబడి చేసే రీసెర్చ్, రాత్రింబవళ్లు పడే ఎడిటింగ్ శ్రమ, ఒత్తిడితో కూడిన డెడ్‌లైన్స్ ఉంటాయి. వీటన్నింటినీ తట్టుకుని నిలబడే క్రియేటర్ల ప్యాషన్‌కు, కష్టానికి నిజమైన గౌరవాన్ని ఇచ్చే వేదికే ఈ VB ఎంటర్‌టైన్‌మెంట్స్ డిజిటల్ మీడియా అవార్డ్స్. ఈ పురస్కారాల వేడుక డిజిటల్ క్రియేటర్లలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

తాము చేసే Hard Work కు తగిన గుర్తింపు లభిస్తుందనే నమ్మకాన్ని ఇది కలిగిస్తుంది. రాబోయే రోజుల్లో మరింత బాధ్యతాయుతమైన, క్వాలిటీ కంటెంట్‌ను సృష్టించేందుకు యువతకు ఇది స్ఫూర్తినిస్తుంది. 'డిజిటల్ ఇండియా' ఆశయాలకు అనుగుణంగా VB ఎంటర్‌టైన్‌మెంట్స్ తీసుకున్న ఈ చొరవ నిజంగా అభినందనీయం. జూన్ 24న ఘనంగా జరిగిన ఈ గ్రాండ్ ఈవెంట్ తెలుగు డిజిటల్ మీడియా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. సరికొత్త టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ, భవిష్యత్తుకు స్ఫూర్తినిస్తున్న VB ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రయత్నం ఇలాగే నిరంతరం కొనసాగాలని ఆశిద్దాం. ఈ సందర్భంగా 'బెస్ట్ వెబ్‌సైట్ ఎడిటర్' విజేత శివ కుమార్ బోయిడాపు గారికి మరియు ఇతర అవార్డు గ్రహీతలకు హృదయపూర్వక అభినందనలు.

## వారణాసి షూటింగ్‌కు మహేశ్‌బాబు బ్రేక్


సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న



మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనుంది. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 'మిర్జాపూర్: ది మూవీ' ఫస్ట్ లుక్ క్యారెక్టర్ పోస్టర్లు విడుదల

'మిర్జాపూర్: ది మూవీ టీజర్ విడుదలకు ఒక రోజు ముందు మేకర్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ఫస్ట్ లుక్ క్యారెక్టర్ పోస్టర్లను విడుదల చేశారు. మిర్జాపూర్ ప్రపంచాన్ని నిర్వచించిన 'గద్దీ', మున్నా భయ్యా, గుడ్డు భయ్యా, కాలీన్ భయ్యా పాత్రలతో రూపొందించిన ఈ పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "గద్దీ హై తో హమ్ హై" అనే శక్తివంతమైన సందేశంతో విడుదలైన ఈ పోస్టర్లు మిర్జాపూర్ యూనివర్స్‌లోని అధికారం, వారసత్వం, ప్రత్యర్థిత్వాలను మరోసారి గుర్తు చేస్తున్నాయి. ఈ పోస్టర్ల విడుదలతో అభిమానుల్లో భారీ



ఉత్సాహం నెలకొంది. మిర్జాపూర్ ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన పాత్రలు మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానుండటంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ సాగుతోంది. అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పిస్తున్న మిర్జాపూర్: ది మూవీ చిత్రానికి గుర్మీత్ సింగ్ దర్శకత్వం వహించగా, పునీత్ కృష్ణ కథను అందించారు. రితేష్ సిద్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కాసిమ్ జగ్‌మాగియా, విశాల్ రామ్‌చందానీ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు భాషలోనూ విడుదల కానున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2026 సెప్టెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.




## APSFTVTDC ఛైర్మన్ అయిన తరువాత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారితో P. భరత్ భూషణ్ గారి మొదటి భేటీ!

APSFTVTDC ఛైర్మన్ P. భరత్ భూషణ్ గారు తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (FFI) వైస్ ప్రెసిడెంట్ గా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ లో సినిమా పరిశ్రమని అభివృద్ధి దిశగా నడిపిస్తానని టీంతో కలిసి కృషి చేస్తానని ముఖ్య మంత్రి గారితో అన్నారు. అలాగే తాను APSFTVTDC ఛైర్మన్ అయిన తరువాత రేపు వెంకటపాలెం టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర జరగనున్న #NBK112 చిత్ర ప్రారంభోత్సవం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ మంత్రులు నారా లోకేష్ గారు, కందుల దుర్గేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరు కావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరిగేలా మ టీం అందరం కలిసి కృషి చేస్తాం

# 'ఆల్ఫా' ఆటిట్యూడ్‌కు ఒక ప్రతీకలా ఉంటుంది

### షూటింగ్ టైంలో ఎంతో ఎంజాయ్ చేశాను – అలియా భట్

యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రాబోతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'ఆల్ఫా'. ఇండియాలో ఇది వరకెన్నడూ రానట్టుగా అలియా భట్, షర్వారిలతో భారీ బడ్జెట్ యాక్షన్ మూవీని రూపొందించారు. ఆల్ఫా చిత్రం ఆటిట్యూడ్‌కు ఒక వేడుకగా, ప్రతీకగా నిలిచే ఓ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ షూటింగ్, అందులోని క్షణాల్ని తాను ఎప్పటికీ మర్చిపోలేను అని అలియా భట్ అన్నారు. . అలియా భట్ మాట్లాడుతూ..''ఆల్ఫా' చిత్రానికి పని చేయడం నాకెంతో



ఆనందంగా ఉంది. నేను ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేసిన సినిమాల్లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుంది. యాక్షన్, గ్రాండియర్, అడ్వెంచర్‌లతో కూడిన ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. ఇది నేను మునుపెన్నడూ అనుభవించని ఓ కొత్త ఎక్స్‌పీరియెన్స్. షూటింగ్‌లోని ప్రతీ క్షణాన్ని నేను ఎంతో ప్రేమించాను, ఆస్వాధించాను. 'ఈ చిత్రంలోని కథ ఇద్దరు మహిళ కథా నాయికల చుట్టే తిరుగుతుంది. అదే నాకు ఎక్కువగా నచ్చిన అంశం. ఇలాంటి గొప్ప స్క్రిప్ట్‌లు మనం అరుదుగా చూస్తుంటాం. ఈ ప్రయాణంలో భాగం అవ్వడం నాకెంతో సంతోషానిచ్చింది. 'ఆల్ఫా' అనేది ఆటిట్యూడ్‌కి, సెలెబ్రేషన్‌కి కేరాఫ్‌గా నిలుస్తుంది. ఇలాంటి ఓ అద్భుతమైన బృందంతో కలిసి పని చేయడం నాకు మరింత ప్రత్యేకంగా అనిపించింది. మా దర్శకుడు, నటీనటులు, యాక్షన్ టీమ్, తెర వెనుక సిబ్బంది ఇలా అందరం కలిసి ఎంతో కష్టపడి ఉత్సాహంతో పని చేశాం. మా ఉత్సాహం అంతా కూడా తెరపై ప్రతిబింబిస్తుందని ఆశిస్తున్నాను. ప్రతి ఉదయం సెట్‌కు వెళ్లడానికి మనస్ఫూర్తిగా ఎదురుచూసేదాన్ని, చిత్రీకరణలోని ప్రతి నిమిషాన్ని ఆస్వాదించాను' అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ దర్శకత్వం వహించిన 'ఆల్ఫా' చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380